జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 07, జనవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


కొత్త వైరస్ కలకలం..

## ఆంధ్రా సర్కార్ అలర్ట్!



- హెచ్ఎంపీవీపై ఆందోళన వద్దు
- ఏపీలో కేసులు నమోదు కాలేదు
- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- కర్నాటక, గుజరాత్ రాష్ట్రాల్లో హెచ్ఎంపివి కేసులు నమోదవుతున్న నేపథ్యంలో
- ఏపీలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్‌లో హెచ్ఎంపీవీ వైరస్‌కు సంబంధించి ఎటువంటి కేసులు నమోదు కాలేదని, ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెండు రోజులుగా మిగతా.. 2లో




## రాష్ట్రానికి సీఎంనైనా
# కుప్పానికి ఎమ్మెల్యేనే..

- గత ఐదేళ్ల విధ్వంస పాలనతో కుప్పం అభివృద్ధి నిలిచిపోయింది
- ఇక అన్ స్టాపబుల్‌గా నియోజకవర్గ అభివృద్ధి
- మోడల్ నియోజకవర్గంగా, టూరిజం హబ్‌గా మార్చేందుకు నిర్దిష్ట ప్రణాళిక
- పీపీపీ విధానంతో కుప్పం దశాదిశ మారుస్తా..
- యువతకు ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగానే అడుగులు
- స్వర్ణ కుప్పం విజన్-2029 డాక్యుమెంట్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**కుప్పం, మహానాడు:** రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయినా కుప్పానికి ఎమ్మెల్యేనే అని, ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి, ఆదరించిన కుప్పం ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకులు కక్షపూరితంగా కుప్పం అభివృద్ధిని అడ్డుకున్నారని, టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై కుప్పం అభివృద్ధి అన్ స్టాపబుల్ అని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకే స్వర్ణ కుప్పం విజన్ - 2029 నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్- 2029 డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆవిష్కరించారు. ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి వివరించారు.

### కుప్పంలో అభివృద్ధి పరుగులు

2024 ఎన్నికల తర్వాత నేను రెండోసారి కుప్పం వచ్చాను. కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి దానికి స్పెషల్ ఆఫీసర్‌గా యువ ఐఏఎస్‌కు బాధ్యతలు అప్పగించా. కుప్పంలో దాదాపు 65 వేల కుటుంబాల వరకూ ఉన్నాయి. ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకున్నాం. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం. కుప్పం నియోజకవర్గంలో పేదరికం లేకుండా ఉండేందుకు ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించి 15 వేల ఉద్యోగాల కల్పన, 100 శాతం సోలరైజేషన్, రహదారుల నిర్మాణం, జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు, నైపుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటు, కార్గోఎయిర్ పోర్టు పూర్తిచేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం, అర్హులకు పెన్షన్లు, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ, సూపర్ స్పెషాలిటీ ఏరియా ఆస్పత్రి నిర్మాణం, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత నీరు, ఎలక్ట్రికల్ సైకిళ్ల పంపిణీ, డ్వాక్రా మహిళలకు ప్రోత్సాహకాలు అందించి కుప్పం నియోజకవర్గాన్ని మోడ్రన్, టూరిజం హబ్‌గా తయారు చేయడం వంటి నిర్దిష్ట ప్రణాళికతో స్వర్ణ కుప్పం విజన్ - 2029 రూపొందించామని అన్నారు.

### ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసపాలన జరిగింది. వ్యవస్థలను భ్రష్టుపట్టించారు. ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారు. ఎవరినీ స్వేచ్ఛగా మాట్లాడనివ్వలేదు. ప్రజలను అణిచివేశారు. వారికి మంచి చేయాలనే ఆలోచన లేదు. రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే వైసీపీని ఓడించాలని నేనూ, నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్ ఇచ్చిన పిలుపునకు మీరు స్పందించి చేతల్లో చూపించారు. నేను సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేశాను. పదేళ్లు ప్రతిపక్షనేతగా పనిచేశాను. రాజకీయాలంటే ఆషామాషీగా తీసుకోకుండా పబ్లిక్ పాలసీ తీసుకొస్తే చరిత్ర తిరగరాయొచ్చని భావించాను. అదే అమలు చేసి అద్భుత ఫలితాలు సాధించాను. ఒక సమర్థ నాయకుడు ఉంటే ఏదైనా సాధ్యమని నిరూపించిన పార్టీ తెలుగుదేశమే. ద్రవిడ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌దే. దురదృష్టవశాత్తు దేవాలయంలాంటి యూనివర్సిటీలను మిగతా.. 2లో



కుప్పంలో ప్రతి ఇంటికి పూర్తి రాయితీతో

## సోలార్ వెలుగులు!

- కరెంటు బిల్లు భారం తగ్గుదల
- తొలుత కుప్పం నుంచే 'అభివృద్ధి' అమలు చేస్తా...
- ప్రశాంతమైన కుప్పంలో గత పాకులు విధ్వంసం సృష్టించారు
- పీఎం సూర్యఘర్ సోలార్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**కుప్పం, మహానాడు:**
రాష్ట్రంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలన్నా తొలుత కుప్పంలో ప్రయోగించాకే రాష్ట్రమంతటా అమలు చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కుప్పం నియోజకవర్గంలోని నడిమూరు గ్రామంలో పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ పైలట్ ప్రాజెక్టును సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. పీఎం సూర్యఘర్ కింద కుప్పం నియోజకవర్గంలోని మిగతా.. 2లో



## చైనా కొత్త వైరస్ వచ్చేసింది

**బెంగళూరులో తొలి కేసు నమోదు**

**బెంగళూర్:** చైనాలో విజృంభిస్తున్న హెచ్ఎంపీవీవైరస్ ఇండియాలోకి ఎంటర్ అయింది. బెంగళూరులో ఎనిమిది నెలల పాపకు హెచ్ఎంపీవీ వైరస్ సోకింది. నగరంలోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో మిగతా.. 2లో

## రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధి

- ఆ లక్ష్యంతోనే స్ఫూర్తి ప్రదాతల పేర్లతో ప్రభుత్వ పథకాలు!
- చాగంటి సలహాలతో నైతిక విలువలపై పాఠ్యాంశాలు
- ఉండి అభివృద్ధికి రఘురామ చేస్తున్న కృషి భేష్
- టాటా సేవలకు గుర్తుగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్
- ఉండి నియోజకవర్గంలో మంత్రి లోకేష్ సుడిగాలి పర్యటన

**ఉండి, మహానాడు:**
విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకే విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తుచేసేలా విద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి, వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ అభిమని అన్నారు. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని నేను మొదటి నిర్ణయం తీసుకున్నాను. నేను మంత్రి అయిన వెంటనే రాజకీయ నాయకుల ఫోటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేశాను. స్కూల్స్ లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదు అని నిర్ణయం తీసుకున్నాను. రాజకీయ కార్యక్రమాలకు పిల్లల్ని తీసుకోని వెళ్ళకూడదు అని స్ట్రిక్ట్‌గా చెప్పానని లోకేష్ తెలిపారు.

108 ఏళ్ల చరిత్ర కలిగి ఇటీవల ఆధునీకరించిన ఉండి జెడ్పిహై స్కూల్ భవనంతో పాటు బ్యాడ్మింటన్, టెన్నిస్ కోర్టులను మంత్రి లోకేష్ ప్రారంభించారు. హైస్కూలు నుంచి గ్రామంలోకి రూ.18 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఉండి హైస్కూలు నుంచి పెదఅమిరంలో దివంగత రతన్ టాటా విగ్రహాన్ని ఆవిష్కరించారు. తర్వాత రతన్ టాటా మిగతా.. 5లో





ఆరోగ్యం కోసం ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట 08



కార్పొరేట్ ధీటుగా బీసీ బిడ్డలకు కంప్యూటర్ విద్య 08



పుస్తక పఠనంతో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం 07



## నెలరోజుల్లో 'నామినేటెడ్' పండగ!

- పార్టీలో సంస్థాగత మార్పుల కోసం ఆలోచన చేస్తున్నాం
- ఒక పదవిలో రెండుసార్లు మాత్రమే ఉండాలనే అంశంపై చర్చ
- ఇదే అమలు అయితే నేను, రామ్మోహన్ నాయుడు ఒక టర్మ్ ఖాళీగా ఉండాలి
- రఘురామ ఇంట్లో కార్యకర్తలతో మంత్రి నారా లోకేష్

**అమరావతి, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీ) నాయకులు, కార్యకర్తలు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండి నియోజకవర్గ పర్యటనలో భాగంగా అమిరంలోని శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు నివాసాన్ని మంత్రి లోకేష్ సోమవారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన పార్టీ కార్యకర్తలతో లోకేష్ మిగతా.. 6లో

## ఎవరితో కలిసి పని చేయడానికైనా మేం సిద్ధం

- హైదరాబాద్ అభివృద్ధికి ఎంఐఎంను కలుపుకుని ముందుకు వెళతాం.
- ఎన్నికల సమయంలోనే రాజకీయాలు
- త్వరలోనే గోషామహల్‌లో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన
- ఈ ఫ్లై ఓవర్‌కు డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని సూచిస్తున్నా
- ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** వైఎస్ హయాంలో అతి పెద్ద ఫ్లైఓవర్ పీవీ ఎక్స్‌ప్రెస్ వే నిర్మించుకున్నాం. మళ్లీ ఇప్పుడు రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకుని మనకు మనమే పోటీ అని మిగతా.. 2లో



## ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

- ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి
- మంత్రులు నాదెండ్ల మనోహర్, వంగలపూడి అనిత

**అనకాపల్లి, మహానాడు:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖ పర్యటన నేపథ్యంలో జిల్లాకు సంబంధించిన ఏర్పాట్లను ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, హోం, విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మధ్యాహ్నం అధికారులతో



నిర్వహించిన సమావేశంలో సమీక్షించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ బహిరంగ సభకు తీసుకువెడుతున్న ప్రతి ఒక్కరిని మిగతా.. 6లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 07, జనవరి 2025



## కమ్మవారి విమోచన దినం ఈ సంక్రాంతి!

**- ఏబీ వెంకటేశ్వరరావు**



**విజయవాడ, మహానాడు:** గత ఐదేళ్లలో కమ్మ వారిపై బహిరంగ యుద్ధం ప్రకటించారని, ఈ సంక్రాంతిని కమ్మవారి విమోచన, విముక్తి దినంగా భావించాల్సిన అవసరం ఉందని మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. గతంలో కమ్మ వారిపై జరిగిన సంఘటనలు మళ్లీ భవిష్యత్‌లో ఎప్పుడూ పునరావృతం కాకుండా చూసుకోవలసిన బాధ్యత కమ్మ వారిపై ఎంతైనా ఉందని మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. కమ్మ వారి పూర్వీకులు ఎంతో మంచి మార్గదర్శనం చూపించారని, దానిని భావి తరాలు అందిపుచ్చుకోవాలని, దీనిని ఒక బాధ్యతగా కమ్మ వారు తీసుకోవాలని సూచించారు. విజయవాడ గంగూరులో ఆదివారం కమ్మ వారి సేవా సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, బోడే ప్రసాద్, ప్రభుత్వ జల వనరుల శాఖ సలహాదారు కన్నయ్యనాయుడు హాజరయ్యారు.

## రాష్ట్రానికి సీఎంనైనా కుప్పానికి ఎమ్మెల్యేనే..

(మొదటిపేజీ తరువాయి..)

కూడా రాజకీయ పునరావాస కేంద్రాలుగా వైసీపీ వాడుకుంది. వర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

### ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యం

నేను నాడు విజన్-2020 అని నినాదం ఇస్తే కొంతమంది హేళన చేశారు. 1995లో నేను సీఎంగా ఉన్నప్పుడు సైబరాబాద్ ప్రాంతమంతా రాళ్లు,రప్పలు. అక్కడ ఐటీని అభివృద్ధి చేసేందుకు హై టెక్ సిటీ నిర్మించాను. ప్రపంచంలోనే ఐటీ సిటీగా హైదరాబాద్ తయారవుతుందని ఆనాడే చెప్పాను. నాడు టీడీపీ హయాంలో వేసిన పునాది కారణంగా తలసరి ఆదాయంలో నేడు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. కష్టపడి



పనిచేస్తే సాధించలేనిదేమీ లేదు. మనమంతా సమిష్టిగా పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. మహాత్ముడు స్వాతంత్ర్యం సాధించారు. పేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ రాజ్యాంగం రాశారు. మన తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు ప్రధానిగా దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్తాం. రాష్ట్రంలో నీటి భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. జూన్ లోగా హంద్రినీవా జలాలను పాలారు వాగుకు తీసుకొస్తా. ఈ వాగుపై చెక్ డ్యామ్ కూడా నిర్మిస్తా. నీటి భద్రత, కరవు నివారణ కోసం గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు ప్రణాళిక రూపొందించాం. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మార్చడంతో పాటు ఖర్చు తగ్గించే విధానాలపై దృష్టి పెట్టాను. స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళ్తున్నాం. భవిష్యత్ లో డీప్ టెక్నాలజీదే హవా. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి 150 సేవలు అందించబోతున్నాం. దక్షిణ భారతదేశంలో ఏళ్ళ తరబడి జనాభా పెరుగుదల రేటు క్షీణించడం ఆందోళన కలిగిస్తోంది. ఏపీ జనాభా గ్రోత్ రేట్ 1.5 % .దక్షణ కొరియా 5% గా ఉంది. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి అని సీఎం చంద్రబాబు అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం ద్రవిడ యూనివర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానమిచ్చి కుప్పం అభివృద్ధికి తీసుకుంటున్న ప్రణాళికలను వివరించారు.




## ఎసిబి ఆఫీసు వద్ద హైడ్రామా

- ఈ నెల 9న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్న ఏసీబీ
- ఏసీబీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశం
- న్యాయవాదిని అనుమతించకపోవడంతో విచారణకు హాజరుకాని కేటీఆర్

**హైదరాబాద్, మహానాడు:** రాష్ట్రంలో రాజకీయంగా ప్రకంపనలు రేపుతున్న ఫార్ములా ఈ రేస్ వ్యవహారానికి సంబంధించి మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు ఎసిబి మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 9న విచారణకు హాజరు కావాలని ఎసిబి తాజాగా జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఎసిబి అధికారులు సోమవారం సాయంత్రం గచ్చిబౌలిలో కెటీఆర్ నివాసానికి స్వయంగా వెళ్లి నోటీసులు అందజేసారు. తమ విచారణలో లీగల్ టీంకు అనుమతి లేదని తాజాగా ఇచ్చిన నోటీసుల్లో కూడా పేర్కొనడం విశేషం. కాగా, ఇదే కేసులో 6 వ తేదిన విచారణకు హాజరు కావాలని గతంలో కెటిఆర్‌కు ఎసిబి ఇచ్చిన నోటీసు ఇవ్వడంతో ఆయన సోమవారం ఉదయం ఎసిబి కార్యాలయానికి వెళ్లారు. అయితే, ఆయన వెంట న్యాయ వాదిని తీసుకెళ్లడంతో కార్యాలయంలోకి ఎసిబి అధికారులు అనుమతించ లేదు. దీంతో కెటీఆర్ ఎసిబి కార్యాలయం ఎదుట బైఠాయించడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది.

న్యాయవాదిని అనుమతించకపోవడం, కెటీఆర్ బైఠాయించడంతో అక్కడ హైడ్రామా చోటు చేసుకుంది. న్యాయవాదిని అనుమతించమని తనకు రాతపూ ర్వకంగా రాసి ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. విచారణలో తనతో పాటు న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని సంబంధిత ఎసిబి అధికారికి కెటిఆర్ లేఖ అందజేసారు. చట్ట ప్రకారం ప్రతి పౌరుడికి ఉన్న తన హక్కులను విని యోగించుకోవచ్చునని, న్యాయవాదిని అనుమతించక పోవడం పట్ల కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. తనను ఎసిబి అడుగు తున్న సమాచారం మొత్తం ప్రభుత్వం వద్దే ఉందని కెటీఆర్ అన్నారు. తన వాదనను ఇప్పటికే హైకోర్టుకు తెలియజేయగా, తీర్పును రిజర్వ్ చేసిందని గుర్తు చేసారు. కోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతో ఎసిబి విచారణకు వచ్చా నని తెలిపారు. న్యాయవాదిని వెంట తీసుకెళ్లడం రాజ్యాంగపరంగా తనన్న హక్కు అన్నారు. విచారణకు సహకరిస్తున్నా & ఇంతమంది పోలీసులెం దుకు? అని ప్రశ్నించారు. న్యాయవాదిని అనుమతించకపోవడం ప్రభుత్వ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమని కెటీఆర్ విమర్శించారు. ఈ కేసు వల్ల రేవంత్ రెడ్డి సాధించేది ఏం లేదన్నారు. అయితే తనను ఎసిబి ఆఫీసులో కూర్చోబెట్టి తన ఇంటికి పోలీసులను పంపించి తనిఖీలు పేరుతో వేధింపులకు గురిచేయాలని చూస్తున్నారని కెటీఆర్ ఆరోపించారు. పట్నం నరేందర్ రెడ్డి విషయంలో జరిగిందే తన విషయంలో చేయాలని రేవంత్ సర్కార్ చూస్తోందన్నారు.

## కుప్పంలో ప్రతి ఇంటికి పూర్తి రాయితీతో సోలార్ వెలుగులు!

(మొదటిపేజీ తరువాయి..)

ప్రతి ఇంటికి వంద శాతం రాయితీతో సౌర ఫలకలు ఏర్పాటు చేసి, విద్యుత్ అందించడమే అందించడమే నా లక్ష్యం. కుప్పంను పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని ప్రతి ఇంటికీ సోలార్ ప్యానల్స్ అమర్చుతాం. మన ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకోవడం చాలా గొప్ప విషయం. మా చిన్నప్పుడు కరెంటు సరిగా ఉండేది కాదు. లాంతర్ల దగ్గర చదువుకునేవాళ్లం. కరెంటు ఎక్కడో ఉత్పత్తి అయ్యేది. దాన్ని మనం వాడుకునేవాళ్లం. కరెంటు పోతే బాధతో తిట్టేవాళ్లం. ఇప్పుడు మన ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకునే పరిస్థితికి వచ్చాం. రాష్ట్రంలో 20 లక్షల కుటుంబాలకు వారి ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి కరెంటు ఉత్పత్తి చేయాలని నిర్ణయించాం. నేను సోలార్, విండ్ కరెంటుకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాను. వీటి వల్ల కరెంటు ఉత్పత్తి చేస్తే చార్జీలు తగ్గుతాయి. 100 శాతం సోలరైజేషన్ చేసేందుకు అధునాతన కాన్సెప్ట్ తో ముందుకొచ్చిన ఐఐటీ కాన్పూర్ వారిని అభినందిస్తున్నాను.

### మన ఇంటిపైనే విద్యుత్ తయారీ

సూర్యఘర్ ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే వారికి రెండు కిలో వాట్లు కరెంటు ఉత్పత్తి చేసుకునేందుకు సబ్సిడీ వస్తుంది. ఒక్కో కిలో వాట్ కు రూ. 30 వేలు చొప్పున రూ. 60 వేలు ఇస్తారు. అయితే, రెండు కిలో వాట్లు కరెంటు ఉత్పత్తికి రూ. లక్షా 10 వేలు ఖర్చవుతుంది. దీనివల్ల నెలకు 200 యూనిట్లు కరెంటు ఉత్పత్తి చేసుకోవచ్చు. మీరు 60 యూనిట్లు కరెంటు వాడితే రూ. 200 నుంచి 300 బిల్లు కడుతున్నారు. మన ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకోగలిగితే 60 యూనిట్లు వాడుకుని మిగిలిన 140 యూనిట్లు గ్రిడ్ కు ఇవ్వొచ్చు. నాలుగైదు ఏళ్లు మీరు ఉత్పత్తి చేసిన కరెంటును గ్రిడ్ కు ఇస్తే మీరు వాడుకున్న కరెంటు ఉచితంతో పాటు, ఐదేళ్ల తర్వాత ఆ ప్యానెళ్లు మీ సొంతమవుతాయి. పైగా మీకు




ఏడాదికి రూ.5 వేల వరకూ ఆదాయం వస్తుంది. ఖర్చు లేకుండా ప్యానెల్స్ పెట్టడంతో పాటు నిర్వహణ బాధ్యతలు కూడా డిపార్ట్ మెంట్ తీసుకుంటుంది. సోలార్ తో విద్యుత్ ఉత్పత్తి వల్ల ఇళ్లకు, వ్యవసాయానికి ఉచితంగా కరెంటు ఇవ్వొచ్చు.

### కాలుష్య కోరల్లో చిక్కుకున్నాం

క్యాన్సర్ వంటి వాటికి కాలుష్యమే కారణం. మనం తినే తిండి, పీల్చే గాలి మొత్తం కాలుష్యమే. ఎరువులతో పండించిన పంట తిని మనం రోగాలబారిన పడుతున్నామని సీఎం అన్నారు. పొల్యూషన్ లేకపోతే




100 ఏళ్లు జీవించవచ్చు.. ఇళ్ల చుట్టూ చెత్తాచెదారం వేయడంతో రోగాల బారిన పడుతున్నాం. చెట్లను పెంచాలి. ఆ గాలి పీల్చితే మీ ఆరోగ్యం బాగుంటుంది. మన కుప్పం నియోజకవర్గంలో కొన్ని చోట్ల 1200 అడుగుల లోపల నీరు ఉంది. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది జూన్ నాటికి హంద్రినీవా పూర్తి చేసి కృష్ణా జలాలు కుప్పం నియోజక వర్గానికి తీసుకొస్తాం. రాబోయే కాలంలో కుప్పం మొత్తం ఎలక్ట్రికల్ సైకిల్స్ రాబోతున్నాయి. కుప్పం నియోజకవర్గంలో పెట్రోల్ బంకుల మాదిరి చార్జింగ్ స్టేషన్లు పెడతాం.

### ఐదేళ్లలో కుప్పంలో అరాచకం

ప్రశాంతతకు మారుపేరైన కుప్పం నియోజకవర్గంలో గత ఐదేళ్లలో విధ్వంసాలు సృష్టించి, ప్రజలను ఇబ్బం దులపాలు చేశారు. ఇష్టానుసారంగా ఎవరైనా తోకలు జాడిస్తే కట్ చేస్తా. కుప్పం నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని సీఎం చంద్రబాబు అన్నారు.

## చైనా కొత్త వైరస్ వచ్చేసింది

(మొదటిపేజీ తరువాయి..)

ఈ కేసు వెలుగు చూసింది. అలాగే మరో మూడు నెలల చిన్నారికి సైతం ఈ వైరస్ సోకినట్లు గుర్తించారు. ప్రస్తుతం ఈ ఇద్దరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.

కాగా, ఒక ప్రైవేట్ ఆసుపత్రి నుండి వచ్చిన నివేదిక ప్రకారం శిశువు పాజిటివ్ పరీక్షించిందని రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. దీనిపై ఇంకా తమ ల్యాబ్ లో ఎలాంటి పరీక్షలు చేయలేదన్నారు. ప్రైవేట్ ఆసుపత్రి పరీక్షలను తాము అనుమానించాల్సిన అవసరం లేదని అంటున్నారు.

ఫ్లూ నమూనాలలో దాదాపు 0.7%. హెచ్ఎంపీవీ గా గుర్తించబడ్డాయి. ఇండియాలో ఇదే తొలి హెచ్ఎంపీవీ వైరస్ కేసు కావడం గమనార్హం. హెచ్ఎంపీవీ లేదా హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ సాధారణంగా 11 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో వస్తుంది.

## ఎవరితో కలిసి పని చేయడానికైనా మేం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి..)

నిరూపించుకున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నాం. ఆనాడు నిజాం హయాంలో ఉస్మాన్ సాగర్,హిమాయత్ సాగర్ లను నిర్మించి హైదరాబాద్ తాగునీటి సమస్యను తీర్చారు.

హైదరాబాద్ నగర అభివృద్ధికి మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవనం లాంటి ప్రాజెక్టులు చేపట్టాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ అభివృద్ధికి ఎవరితో కలిసి పనిచేయడానికైనా మేం సిద్ధం.హైదరాబాద్ అభివృద్ధికి ఎంఐఎంను కలుపుకుని ముందుకు వెళతాం. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు, నగర అభి వృద్ధిలో అందరినీ కలుపుకుని ముందుకు వెళతాం.

రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే అభివృద్ధిలో తెలంగాణ మరింత ముందుకు వెళుతుంది. ఇది ఓల్డ్ సిటీ కాదు. ఒరిజినల్ సిటీ.. ఒరిజినల్ హైదరాబాద్. మిరాలం ట్యాంక్ పై కేబుల్ బ్రిడ్జి నిర్మించి



పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం. అభివృద్ధికి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పనులు పూర్తి చేసే బాధ్యత ఇక్కడి ప్రజా ప్రతినిధులదే. త్వరలోనే గోషామహల్‌లో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తాం. ఈ ఫ్లైఓవర్ కు డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని సూచిస్తున్నా.

## గుంటూరు ఆనంద భవన్

తమిళనాడులోని మదురై నుంచి వచ్చిస్థిరపడి గత 73 ఏళ్లగా బ్రాడీపేట మైన్ రోడ్‌లో భోజన ప్రియులకు సేవలందిస్తున్న సుపరిచిత శాకాహార భోజనశాల, అరిటాకులో గుంటూరు BPT బియ్యపు వేడివేడి అన్నంతో ఆకుకూర పప్పు, కాచిననెయ్యి , రోటి పచ్చడి, గుంటూరు ఊరగాయ, ఓ వేపుడు, సాంబారు, రసం , అప్పడం, గడ్డపెరుగు ఇవే అక్కడి నిత్య మెనూ




! ఉప్పు ,పులుపు, కారం నూనె కనపడని వంటలవి. సాంబారులో ఉల్లిపాయ అక్కడి ఓ ప్రత్యేకత ఏళ్ళ తరబడి నిత్యం భోంచేసే వాళ్ళు ఎంతోమంది, తినేవాళు కు ఏమికావాలో చూసి తెలిసికొని అడిగి వడ్డించే సీనియర్ సర్వర్లు. వీళ్ళలో చాలా మంది గత 25-30 ఏళ్లగా పనిచేసే వాళ్లే. కాకపోతే పాతకాలం నాటి పర్నిచరు ,శిదిలావస్తకోస్తున్న బిల్డింగ్. కొత్తవాళ్లకు నచ్చని వాతావరణంలా ఉన్నా, వాళ్ళు ఓమాటు భోంచేస్తే మళ్ళా అక్కడికి వెళ్ళాల సిందే. మీరు ఓమాటు ప్రయత్నించండి !!

-సేకరణ

## కొత్త వైరస్ కలకలం.. ఆంధ్రా సర్కార్ అలర్ట్!

(మొదటిపేజీ తరువాయి..)

హెచ్ఎంపీవీపై కేంద్రం అందించిన సాధారణ సలహా, సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న వార్తల దృష్ట్యా ముఖ్యమంత్రి సోమవారం వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కర్నాటక, గుజరాత్ రాష్ట్రాల్లో హెచ్ఎంపీవీ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో అధికా రులు అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీనియర్ వైద్య నిపుణులు చెబుతున్నారని ఆయన వివరించారు. రాష్ట్రంలో హెచ్ఎంపీవీ కేసులు ఏవీ నమోదు కాలేదని ఆయన చెప్పారు. తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యం, ఐఎల్ఐ వంటి ఇన్ఫ్లుఎంజా కేసులలో కూడా ఎటువంటి పెరుగుదల నమోదు కాలేదన్నారు. ఈ వైరస్ కు తేలికపాటి స్వభావం ఉన్నందున ఆందోళన అవసరం లేదని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ విషయంలో ప్రభుత్వానికి అవసరమైన సాంకేతిక ఇన్‌పుట్‌లను అందించడానికి మైక్రో బయాలజిస్ట్, పీడియాట్రిషియన్స్, పల్మోనాలజిస్ట్, ప్రివెంటివ్ మెడిసిన్ ప్రొఫెసర్‌లతో నిపుణుల కమిటీ (టాస్క్ ఫోర్స్) ఏర్పాటు చేశామన్నారు. పరిస్థితిని మెరుగుపర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకునే అంశంపై ఈ కమిటీ ప్రభుత్వానికి సూచనలు అందచేస్తుందని ఆయన వివరించారు.

ఇది ఒక నిర్దిష్ట కాలపు (సీజనల్) వైరస్ కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. వైరస్ ప్రభావితుల పరీక్ష కోసం, హెచ్ఎంపీవీ వైరస్‌ని పరీక్షించడానికి యూనిప్లెక్స్ కిట్‌లను సేకరించాలని సూచించారు. రాష్ట్రంలో ఐసిఎంఆర్ గుర్తింపు పొందిన 10 వైరాలజీ ల్యాబ్‌లు అందుబాటులో ఉన్నాయని, ఈ సౌకర్యాలలో హెచ్ఎంపీవీ పరీక్షలు చేయవచ్చని చెప్పారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవి) పూణేలో హెచ్ఎంపీవీ నిర్ధారణ పరీక్ష జరగాలని కేంద్రం సూచించిందన్నారు.

ఐసిఎంఆర్ గుర్తింపు పొందిన విడిఆర్ఎల్ ల్యాబ్ లకు అవసరమైన టెస్టింగ్ కిట్‌లను సరఫరా చేస్తామని కేంద్రం తెలిపిందన్నారు. జర్మనీ నుండి మొదటగా 3,000 టెస్టింగ్ కెపాసిటీ కిట్‌లను కొనుగోలు చేయాలని సూచించారు. 4.50 లక్షల ఎన్95 మాస్కులు, 13.71 లక్షల ట్రిపుల్ లేయర్డ్ మాస్కులు, 3.52 లక్షల పీపీఈ కిట్లు తక్షణమే అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆరోగ్య సౌకర్యాలకు సరఫరా చేయడానికి పై వాటిని, శానిటైజర్ లు మరిన్ని స్టాక్‌లను రాబోయే మూడు నెలలకు సేకరించాలని సీఎం సూచించారు. చికిత్స కోసం అవసరమైన ఔషధాల లభ్యతను కూడా ముఖ్యమంత్రి సమీక్షించారు. హెచ్ఎంపీవీ సంబంధిత అనారోగ్యం చికిత్సకు అవసరమైన మందులు తగినన్ని అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. అవసరమైతే, రిబావిరిన్ వంటి ప్రత్యేక మందులను ఎపిఎంఎస్ఐడిసి ద్వారా సరఫరా చేసే వరకు స్థానికంగానే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు. అన్ని ప్రభుత్వ బోధన, జిల్లా ఆసుపత్రులలో 20 పడకల ఐసోలేషన్ వార్డులను అవసరమైతే సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోని అన్ని ఓపీ ప్రాంతాల్లో ఆటో శానిటైజర్ డిస్పెన్సర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. అంతరాయం లేని ఆక్సిజన్ సరఫరా, ఆక్సిజన్ పైపు లైన్లు, లిక్విడ్ ఆక్సిజన్ సరఫరా, పీఎస్ఏ ప్లాంట్ల లభ్యత వంటి అంశాలపై అన్ని ఆసుపత్రులలో మాక్ డ్రిల్ నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

## ఆందోళన అవసరం లేదు

**- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్**

అంతకు ముందు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విశాఖపట్నం నుండి హెచ్ఎంపీవీ వ్యాప్తిపై ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు వైద్య ఆరోగ్యశాఖ పూర్తి సన్నద్ధతతో ఉండాలన్నారు. తాజా పరిస్థితినిఎప్పటికప్పుడు తనకు వివరిం చాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ సీఎస్ ఎం.టి.కృష్ణబాబుతో పాటు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ మంజుల, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ వాకాటి కరుణ, ఏపీఎంఎస్ ఐడీసీ ఎండి డాక్టర్ ఎ.సిరి, డీఎంఇ డాక్టర్ నరసింహం, డిహెచ్ డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో నమోదయిన తీవ్రమైన అక్యూట్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్, ఇన్‌ఫెక్షన్ ఐఎల్ఐ వంటి ఇన్‌ఫ్లుఎంజా కేసులను నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. తదుపరి నిర్వహణ కోసం ఏదైనా హాట్‌స్పాట్‌లను గుర్తించడంతో పాటు ప్రజలకు... సబ్బుతో 20 సెకన్ల పాటు హ్యాండ్ వాష్, మాస్క్ వాడకం, పరిశుభ్రత నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. నమోదవుతున్న జ్వరబాధితులపై నిఘా ఉంచాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైరస్ తీవ్రత ఏమీ లేదని సీఎం స్పష్టం చేశారు. అందువల్ల భయాందోళన అవసరం లేదని, కేసుల పెరుగుదలతో ఎదురయ్యే పరిస్థితిని ఎదు ర్కొనేందుకు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి పునరుద్ఘా టించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 07, జనవరి 2025

డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారథ్యంలో





బోడపూడి సుబ్బారావు (BSR)

సారథ్యంలో



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 07, జనవరి 2025

# షేక్ హ్యాండ్స్ వద్దు!

- రేవంత్ సర్కార్ హైఅలర్ట్
- మార్గదర్శకాలు జారీ



**హైదరాబాద్, మహానాడు:** చైనాలో మెటాన్యుమోవైరస్ (హెచ్ఎంపీవీ) శరవేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందస్తు చర్యలు చేపట్టింది. కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా శరవేగంగా నిర్ణయాలను తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ ప్రజారోగ్యం- కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.రవీందర్ నాయక్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క హెచ్ఎంపీవీ కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. దీని బారిన పడకుండా ఉండటానికి పలు సూచనలు ఇచ్చారు.

హెచ్ఎంపీవీ మరో రెస్పిరేటరీ వైరస్ అని, చలికాలంలో జలుబు, ఫ్లూ తరహా లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ప్రత్యేకించి- చిన్నపిల్లలు, వయోధిక వృద్ధులు దీని బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు కొన్ని సూచనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని కోరారు. దగ్గు, తుమ్ముతున్నప్పుడు నోటికి లేదా ముక్కుకు హ్యాండ్ కర్చీఫ్ లేదా టిష్యూ పేపర్ను అడ్డు పెట్టుకోవాలి. సబ్బు లేదా అల్కహాల్తో కూడిన శానిటైజర్తో తరచూ చేతులను శుభ్రపర్చుకోవాలి.

గుంపుగా ఉండే ప్రదేశాలకు వెళ్లకూడదు. అలాంటి ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలి. ఫ్లూతో బాధపడుతున్న వారికి దూరంగా ఉండాలి. జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్నప్పుడు బహిరంగ ప్రదేశాలకు వెళ్లకూడదు. గుంపులో తిరగకూడదు. చాలినంత మంచినీళు తీసుకోవాలి. పౌష్టికాహారాన్ని స్వీకరించాలి. అనారోగ్యం బారిన పడినప్పుడు ఇతరులను కలుసుకోవడాన్ని తగ్గించాలి. ఇంట్లోనే ఉండాలి. గాలి ధారాళంగా వచ్చేలా చేసుకోవాలి. కంటి నిండా నిద్రపోవాలి.

ఇతరులకు షేక్ హ్యాండ్స్ ఇవ్వకూడదు. ఒకసారి వినియోగించిన టిష్యూ పేపర్లు, హ్యాండ్ కర్చీఫ్ను మళ్లీ వాడకూడదు. అనారోగ్యంతో బాధపడుతున్న వారితో దూరంగా ఉండాలి. తరచూ కంటిని నలుపుకోవడం, ముక్కు, నోటిని చేత్తో తుడుచుకోవడాన్ని మానుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయకూడదు.

# సమర్ధవంతంగా 'శాప్' విధులు

- ప్రణాళికాబద్ధంగా క్రీడాభివృద్ధి పనులు
- స్పోర్ట్స్ అథారిటీ అధికారులతో శాప్ ఛైర్మన్ రవినాయుడు



**విజయవాడ, మహానాడు:**

క్రీడాకారులకు మెరుగ్కైన సదుపాయాలు కల్పించే దిశగా శాప్ అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. శాప్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో శాప్ అధికారులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శాప్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడాభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల్లో శాప్, ఖేలో ఇండియా, కేంద్రప్రభుత్వ నిధులతో చేపడుతున్న మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, క్రీడావికాస కేంద్రాలు, స్పోర్ట్స్ ఎరీనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.

క్రీడాభివృద్ధి పనులకు సంబంధించి పనుల పురోగతిపై ఎప్పటి కప్పుడు సమీక్షలు నిర్వహించి నివేదించాలన్నారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీలపై దృష్టి సారించాలని, ఆయా జిల్లాల్లో జరుగుతున్న పనుల విషయంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్స్, ఖేలో ఇండియా గేమ్స్, ఏషియన్ గేమ్స్ నిర్వహించే విధంగా ఆయా జిల్లాల్లో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. క్రీడాకారులకు మెరుగ్కైన వసతులు కల్పించడం మనందరి బాధ్యతని గుర్తు చేశారు.

ఏపీని క్రీడాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దడం, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులను తయారుచేయడమే సీఎం చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. సీఎం ఆశయాలకు అనుగుణంగా సమష్టి కృషితో పనిచేయాలని ఆయన సూచించారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, దానికి అనుగుణంగా క్రీడా సంఘాలు, శాప్ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుని క్రీడాకారులకు అన్ని విధాలుగా తోడ్పాటునందించాలన్నారు.



## ఏపీలో ప్రధాని పర్యటన దిగ్విజయం చేసేందుకు

# కూటమి నేతలు సన్నాహాలు

- విశాఖలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నేతలతో సమావేశం

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో గత ఐదేళ్లు చతికిల పడిన అభివృద్ధి నేడు వేగంగా పుంజుకుంటోంది. వచ్చిన ఏ అవకాశం వదలకుండా అటు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇటు మంత్రి నారా లోకేష్లు పెట్టుబడుల వర్షాన్ని కురిపించేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

రాష్ట్రంలో కంపెనీలను నెలకొల్పేందుకు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా వివిధ కంపెనీల ప్రారంభోత్సవానికి ఈ నెల ఎనిమిదోతేదీన దేశ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం తెలుగు దేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు సోమవారం కూటమి నేతలతో విశాఖలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రధాని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల రోడ్ షో తో పాటు సభ నిర్వహణపై చర్చించారు. రోడ్ షోకు అధికంగా జనాలు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి భద్రతా లోపాలు తలెత్తకుండా, ప్రజలెవ్వరూ ఇబ్బందులు పడకుండా ఉండేలా చూసుకోవాలని కోరారు. భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని సూచించారు.

సుమారు మూడు లక్షల మంది సభకు హాజరయ్యేలా నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటనకు అంత్యంత ప్రాధాన్యతనివ్వాలని కోరారు. కూటమి నేతల మధ్య సమన్వయ లోపం లేకుండా ఉండేందుకు అయిదు కమిటీలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రధానికి ఎయిర్ పోర్ట్ లో స్వాగతం పలికేందుకు ఒక కమిటీ, రోడ్ షో, సభకు ఆహ్వానం పలికేందుకు అలాగే వీడ్కోలు పలికేందుకు ఇలా ఐదు కమిటీలను నియమించినట్టు తెలిపారు.

ప్రధాని విశాఖ పర్యటన దిగ్విజం చేసేందుకు నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, ఎంపీలు సీఎం రమేష్, భరత్, ఎమ్మెల్యేలు విష్ణువర్ధన్ రాజు, నల్లమిల్లి రాధాకృష్ణ, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 'హైందవ శంఖారావం'

# విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

- సభ కన్వీనర్, వీహెచ్పీ ప్రాంత కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్



**విజయవాడ, మహానాడు:** విశ్వ హిందూ పరిషత్(వీహెచ్పీ) నిర్వహించిన హైందవ శంఖారావ సభా కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలి వచ్చి పాల్గొన్న హిందూ బంధువులందరికీ హృదయ పూర్వక ధన్య వాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమానికి విచ్చేసి అనుగ్రహ భాషణం, ఆశీస్సులు అందించిన పూజ్య ధర్మాచార్యులందరికీ నమోవాకాలు తెలుపుకొంటున్నామని హైందవ శంఖారావ సభ కన్వీనర్, వీహెచ్పీ ప్రాంత కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమానికి విచ్చేసి మార్గదర్శనం అందించిన విశ్వ హిందూ పరిషత్ కేంద్రీయ పెద్దలకు, గత మూడు నెలలుగా ఈ కార్యక్రమ విజయవంతం అయ్యేందుకు నిరంతరం పనిచేసిన వివిధ సంస్థల కార్యకర్త బంధువులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. సభలో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన చేసిన కళాకారుల బృందానికి కృతజ్ఞతలు అందిస్తున్నాం.

ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు, ఆర్థిక సహకారం అందించిన దాతలకు, వాహనాలు ఏర్పాటు చేసిన వివిధ సంస్థల అధిపతులకు, సభా నిర్వహణకు స్థలాన్ని అందించిన సభాధ్యక్షులుడు గోకరాజు గంగరాజుకి, సభా నిర్వహణకు సంపూర్ణ సహకారం అందించిన ఎస్ఎల్వీ లైలా గ్రీన్ మెడోస్ సంస్థ కి, పోలీసు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, రైల్వే, నగర కార్పొరేషన్, కేసరపల్లి పంచాయతీ అధికారులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ప్రతినిధులకు విశ్వ హిందూ పరిషత్ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు తెలిపారు.










# వైసీపీ మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు బంధువు దౌర్జన్యం

- మహిళను నగ్నంగా ఫోటోలు తీసి రూ. 50 లక్షలు, 80 సవర్ల బంగారం దోపిడీ
- భూ కబ్జాలపై వెల్లువెత్తిన వినతులు.. అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేసిన నేతలు


**మంగళగిరి,మహానాడు:** వైసీపీ మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు బంధువు మోదాల శ్రీనివాసరావు అతని అనుచరులు అక్రమంగా తన జామాయిల్ తోటలోకి ప్రవేశించి తోటలోని జామాయిల్ చెట్లను నరికి అమ్ముకున్నారని వాటి విలువ దాదాపు రూ.25 లక్షలు ఉంటుందని అంతే కాకుండా తమను పొలంలోకి వెళితే చంపేస్తామని బెదిరిస్తున్నారని ప్రకాశం జిల్లా అర్ధవీడుకు చెందిన అంజిరెడ్డి ఫిర్యాదు చేశారు.

వారి కబ్జా నుండి తమ పొలాన్ని విడిపించి వారిపై చర్యలు తీసుకొని తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని బాధితుడు సోమవారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు ఎమ్మెల్సీ అశోక్ బాబు, చైర్మన్ లు కుడిపూడి సత్తిబాబు, సజ్జా హేమలత లకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

- ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలానికి చెందిన ఓ మహిళ వాపోతూ.. తాను స్నానం చేస్తున్న సమయంలో ఎదురింట్లో ఉంటున్న మాచర్ల పుష్ప అనే మహిళ నగ్నంగా తనను ఫోటోలు తీసి బెదిరించి రూ. 50 లక్షలు 80 సవర్ల బంగారం తీసుకుందని.. దానితో ఆగకుండా తన ఫోటోలను అడ్డుపెట్టుకుని తన బంధువులను బెదిరించి డబ్బులు తీసుకుంటుందని తెలిపారు. దాంతో తాను ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని.. మాచర్ల పుష్ప వెనుక ఆమె భర్త బ్రహ్మయ్య, కుమారుడు వీరేంద్ర, అల్లుడు ఆనంద్ బాబులు ఉండి కావాలని ఈ పని చేయించారని వారిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని దయ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె గ్రీవెన్స్ లో నేతలకు మొరపెట్టుకుంది.
- నంద్యాల జిల్లా అవుకు మండలం శింగనపల్లె గ్రామానికి చెందిన శివ ప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రి ఆర్మీలో పనిచేసేవారని దాంతో కర్నూలు జిల్లాలోని కల్లూరు మండలం గణేష్ నగర్ లో ప్రభుత్వం ఫ్లాట్ ఇచ్చిందని.. దాన్ని నాగేశేషు అనే వ్యక్తి కబ్జా చేసేందుకు చూస్తే.. అధికారులు తమకే ఆ ఫ్లాట్ పై హక్కులు ఉన్నాయని తెల్చారని దాంతో అక్కడ గుడిసే కొట్టం వేసుకోని కాంపౌండు కట్టుకోగా.. దాన్ని నాగశేషు కూలగొట్టారని.. అతనిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



- పల్నాడు జిల్లా మాచర్ల కు చెందిన నిమ్మగడ్డ రమేష్ విజ్ఞప్తి చేస్తూ.. భీమా శ్రీను అనే వ్యక్తి తమ వద్ద పొలాన్ని కౌలుకు తీసుకొని దాన్ని కబ్జా చేయడానికి యత్నిస్తున్నారని గేట్లను తొలగించిన దానిపై ప్రశ్నిస్తే.. తమపై దౌర్జన్యానికి వచ్చాడని అతనిపై చర్యలు తీసుకొని తమ భూమికి సరి హద్దులు ఏర్పాటు చేయాలని గ్రీవెన్స్లో నేతలకు విజ్ఞప్తి చేశారు.
- మాచర్ల మండలం విజయపురి సౌత్ కు చెందిన ఎర్రపల్లి ముత్యాలమ్మ విజ్ఞప్తి చేస్తూ.. దుర్గి మండలం మంగాపురం తండాలో తన తల్లికి చెందిన ఆస్తి వారసత్వంగా తనకు రావాల్సి ఉండగా వైసీపీ సానుకూల పరులు ఆక్రమించుకున్నారని వారి కబ్జా నుండి తనకు రావాల్సిన భూమిని విడిపించాలని ఆమె వేడుకుంది.
- అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన ఓబులేసు విజ్ఞప్తి చేస్తూ.... తన పేరుమీద ఉన్న భూమిని గోల్ల వీరన్న, పీ. ఓబులేసు, పప్పు వీరాంజనేయులు అక్రమంగా వారి పేరుమీదకు ఆన్లైన్ చేసుకున్నారని.. అలాగే ఈ ఆక్రమణపై ప్రశ్నిస్తే తనను చంపాలని చూస్తున్నారని వారు వైసీపీ సానుభూతి పరులని వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.





- విజయనగరం జిల్లా, గుర్ల మండలం దేవుని కణపాక గ్రామానికి చెందిన గౌరీ శంకర్ విజ్ఞప్తి చేస్తూ.. గతంలో గిరిజనులైన తమకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని పక్క గ్రామవైసీపీ సర్పంచ్ ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని దీనిపై కలెక్టర్ కార్యాలయంలో ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవంలేదని.. దయ చేసి అతనిపై చర్యలు తీసుకొని తమ భూమి కబ్జాకు గురికాంకుడా తమ భూమికి సర్వే రాళ్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
4
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 07, జనవరి 2025







కుప్పం నియోజకవర్గ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి జిల్లా అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం సిఎం చంద్రబాబు గారు ద్రవిడ యూనివర్సిటీ ఆడిటోరియంలో స్వర్ణ కుప్పం విజన్-2029 డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు.





























జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 07, జనవరి 2025




# రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధి



(మొదటిపేజీ తరువాయి..)

మార్గ్‌గా నామకరణం చేసిన భీమవరం – ఉండి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. సాగి ప్రసాదరాజు సౌజన్యంతో 35 లక్షలతో వాటర్ ప్లాంట్ ను మంత్రి లోకేష్ వేదికపై నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన అమిరంలోని ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 108 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ స్కూలు ప్రారంభోత్సవానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నా.

మనసున్న మహారాజు పీవీజీ రాజు విద్యాభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. ఆయన ఆస్తులు దానం చేసి ఎన్నో స్కూల్స్ ఏర్పాటు చేశారు. విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చారు. ఎయిడెడ్ స్కూల్స్ వ్యవస్థను ప్రారంభించారు. సిరీస్ రాజు లాంటి ఎంతో మంది గొప్ప వాళ్ళు ఈ స్కూల్ లో చదువుకున్నారు. సమావేశానికి వచ్చిన



విద్యార్థులను చూస్తే కాలేజి రోజులు గుర్తు వస్తున్నాయి. కాలేజిలో ఫ్రెండ్ షిప్ జీవితాంతం గుర్తుంటుంది. 2019–24 వరకు కుటుంబం ఇబ్బందులు పడినప్పుడు నాకు స్నేహితులు అండగా నిలిచారు. తల్లిదండ్రులకు చెప్పలేని విషయాలను మిత్రులకు చెప్పి పరిష్కరించుకోవాలి. నాకు కఠినమైన ప్రయాణం ఇష్టం. మంగళగిరిలో 1985 తర్వాత తెలుగుదేశం పార్టీ(టీడీపీ) గెలవలేదు. 2019లో 5300 ఓట్లతో ఓడిపోయా. అయిదేళ్లు నియోజకవర్గానికి వదలకుండా కష్టపడ్డా. ప్రజల ఆశీస్సులతో 91 వేల మెజారిటీతో గెలిచాను. దేవుడు ఒక్కొకరికి ఒక్కో రకమైన పరీక్ష పెడతాడు. పరీక్షను జయించే శక్తి మనకు ఇస్తాడు. సంకల్పంతో పనిచేస్తే ఏదైనా సాధించగలం. నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి జీవన ప్రయాణం చేయాలి.

## దేశాభివృద్ధిలో రతన్ టాటా కీలకపాత్ర

ఒక వ్యాపార వేత్తగా ఉండి కంట్రీ ఫస్ట్ అనే నినాదానికి కట్టుబడి చివరి వరకు పనిచేసిన వారు రతన్ టాటా. భారతీయ కంపెనీల సమర్థను ప్రపంచానికి చాటిన గొప్ప పారిశ్రామిక వేత్త, విజనరీ రతన్ టాటా. ఇతర దేశాల కంపెనీలను కొనుగోలు చేసి విజయవంతంగా నడిపిన గొప్ప వ్యక్తి ఆయన. టాటా కంపెనీ పేరు వినగానే ఒక గౌరవం, ఒక ఆదరణ, ఒక నమ్మకం కలుగుతుంది. కోట్ల మంది విశ్వాసాన్ని పొందడం, దాన్ని దశాబ్దాలుగా కొనసాగించడం చిన్న విషయం కాదు. దీని వెనక ఎంతో దీక్ష, పట్టుదల, చిత్తశుద్ధి ఉంది. రతన్ టాటా సామాజిక కార్యక్రమాలకు కూడా పెద్ద ఎత్తున ఆర్థిక సాయం చేసి ఉదారతను చాటుకున్నారు.







మా అమ్మమ్మ క్యాన్సర్ తో చనిపోతే ఎన్టీఆర్ హైదరాబాద్ లో వరల్డ్ క్లాస్ వైద్యం ఉండాలనే ఉద్దేశంతో బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుచేశారు. ఆ సంస్థ కోసం 1992లో రతన్ టాటా 25 కోట్లు విరాళం ఇచ్చారు. 2014 హుద్ హుద్ తుపాను సమయంలో టాటా ట్రస్ట్ సీఈవోకు నేను ఫోన్ చేస్తే 30సెకన్లలో మూడు కోట్లు సమకూర్చారు. డబ్బివ్వడం గొప్పకాదు, మాకు ఎటువంటి ప్రచారం అవసరం




లేదన్నారు. ఆ మహనీయుడు చనిపోయేముందు నేనే బాంబే హౌస్ కు వెళ్లారు. అప్పటికే తీవ్ర అనారోగ్యంతో ఉన్నారు. టాటా ఛైర్మన్ చంద్రశేఖరన్ టీసీఎస్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి 10 వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా రాష్ట్రంలో ప్రజా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుచేసి యువతకు మెరుగైన నెట్ వర్కింగ్ అందించేందుకు కృషిచేస్తాం.

## టాటా గ్రూపును అగ్రగామిగా తీర్చిదిద్దిన రతన్

టాటా గ్రూప్ రతన్ టాటా హయాంలోనే 10 వేల కోట్ల డాలర్ల వ్యాపార సామ్రాజ్యంగా అవతరించింది. టాటా గ్రూపును సాల్ట్ నుంచి సాఫ్ట్ వేర్ వరకు తీసుకెళ్లారు. లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు 50 స్టార్టప్ లలో పెట్టుబడి పెట్టారు. తన సమర్థ నాయకత్వంలో ఆయన టాటా మోటార్స్, టాటా స్టీల్, టీసీఎస్, టాటా పవర్, టాటా కెమికల్స్, ఇండియన్ హోటల్స్, టాటా టెలీ సర్వీసెస్ సంస్థలను అగ్రశ్రేణి సంస్థలుగా తీర్చిదిద్దారు. టీసీఎస్ ను.. దేశంలో వెయ్యికోట్ల డాలర్ల వార్షిక ఆదాయం మైలురాయి దాటిన తొలి భారత ఐటీ కంపెనీగా నిలిపారు. 'ఇండికా' కారును దేశీయంగా అభివృద్ధి చేయడం ద్వారా, భారత ఆటోమొబైల్ కంపెనీలకు సొంతంగా కార్లను అభివృద్ధి చేసే సత్తా లేదన్న వాదానికి ఆయన తెరదించారు. టాటా గ్రూప్ నుంచి గతంలో ప్రభుత్వ పరమైన ఎయిరిండియాను మళ్లీ టాటాల పరిధిలోకి తేవాలన్నది రతన్ టాటా చిరకాల వాంఛ. అందులో భాగంగానే తమ గ్రూప్ వ్యవస్థాపకుడు జేఆర్‌డీ టాటా ప్రారంభించిన ఎయిర్ ఇండియాను మళ్లీ తమ పరిధిలోకి తేవాలనే ఏకైక లక్ష్యంతోనే ఎయిర్ ఇండియాను టాటా కొనుగోలు చేశారు. టాటా ను ఇండియాలోనే కాకుండా ప్రపంచ పటం పై పెట్టిన గొప్ప వ్యక్తి పద్మవిభూషణ్ రతన్ టాటా. 1961లో టాటా గ్రూప్?లో చేరిన



రతన్ టాటా దేశ పారిశ్రామిక, వాణిజ్య రంగ పురోగతిలో కీలకపాత్ర పోషించించారు. వ్యాపారాలు చేయడం వేరు... విలువలతో కూడిన వ్యాపారాలు చేయడం వేరు. అలాంటి వారు అరుదుగా ఉంటారు. ఆ కోవలోకి వచ్చే మహనీయుడు రతన్ టాటా. అహర్నిశలు దేశం గురించి ఆలోచించిన రతన్ టాటా విగ్రహం పెట్టిన రఘురామ కృష్ణంరాజుకు అభినందనలు.

ఉండి అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం నుంచి సహకారం అందించే బాధ్యత తీసుకుంటా. డ్రగ్స్, గంజాయి వల్ల భవిష్యత్




తరాలు నాశనమయ్యే పరిస్థితి నెలకొంది. చంద్రగిరిలో గంజాయి కారణంగా తన బిడ్డ నాశనమైందని ఒక తల్లి చెప్పింది. మత్తు పదార్థాల నివారణకు డ్రగ్స్ వద్దుబ్రో పేరుతో క్యాంపెయిన్ రూపొందించాం. ఈగల్ టీమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ఇది ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంటుంది.

సినిమా ట్రయిలర్ లో వచ్చే ముఖేష్ మాదిరిగా డ్రగ్స్ వల్ల యువత బతుకు దుర్భరంగా మారుతోంది. డ్రగ్స్ వద్దు బ్రో, డోన్ట్ బి ముఖేష్ అని ప్రచారం చేపడుతున్నాం. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస శర్మ, శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, పశ్చిమగోదావరి కలెక్టర్ సి.నాగరాణి, ఎమ్మెల్యేలు పులివర్తి రామాంజ నేయులు (భీమవరం), కామినేని శ్రీనివాస్(కైకలూరు), మద్దిపాటి వెంకట్రాజు(గోపాలపురం) తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోపాటు నైతిక విలువలూ ముఖ్యమే

ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లినా మీరు చదువుకున్న స్కూల్స్ ను మర్చిపోకండి. మీరు చదువుకున్న గ్రామాల్లో



కంపెనీల శాఖలు ఏర్పాటుచేయండి. ఆంధ్రా మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందిస్తున్నాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడిభోజన పథకం కింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, ఆయా ప్రాంతాల ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నాం. టీచర్లు చదువు మాత్రమే చెప్పాలి ఇతర పనులు, పనికిమాలిన యాప్స్ తొలగించాలని నిర్ణయం తీసుకున్నాం. 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రూ. 944 కోట్లతో ఉచితంగా"సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్స్"పంపిణీ చేశాం. అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం. త్వరలో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించబోతున్నాం. కేజీ టూ పీజీ కరికులం మారుస్తున్నాం.

చదువుతో పాటు నైతిక విలువలు చాలా ముఖ్యం. మహిళల్ని గౌరవించడం చిన్న వయస్సు నుండే నేర్పించాలి. నేను పాదయాత్ర చేసినపుడు అనేకమంది మహిళలు తమ భద్రతపై ఆందోళన వ్యక్తంచేశారు. మహిళలకు గౌరవించేలా చట్టాలుచేస్తే సరిపోదు, సమాజంలో మార్పురావాలి. మార్పు ఇంటినుంచే మొదలుకావాలి. మార్పుతేవడానికి ఆడ–మగ సమానమనే భావన కల్పిస్తాం. స్కూలు టెక్స్ట్ బుక్‌లో సమానంగా ఫోటోలు ఉండేలా చూస్తాం. మహిళలను చులకనగా చేసే పదాలు వాడకూడదు. ఆడ, మగ సమానం అనే భావన కలిగేలా ప్రత్యేక లెస్సన్స్ తీసుకొస్తాం. పిల్లల్లో నైతిక విలువలు పెంచడం కోసం నైతిక విలువల సలహా దారునిగా చాగంటి కోటేశ్వర రావు గారిని నియమించాం. వారి డైరెక్షన్ లో ప్రత్యేక పాఠాలు రూపొందిస్తాం.



## అవిశ్రాంత పోరాట యోధుడు ట్రిపుల్ ఆర్



ఉండి టీడీపీకి కంచుకోట. ఉండి నియోజకవర్గం నా గుండెల్లో ఉంటుంది. ఇక్కడి ప్రజలు చూపించే ప్రేమ నేను అప్పటికీ మర్చిపోలేను. మన ఫైర్ బ్రాండ్ ట్రిపుల్ ఆర్. ఆర్. ఆర్ అంటే రియల్, రెస్పాన్సిబుల్, రెబల్. ఐదేళ్లు ఎలా పోరాడారో చూశారు కదా. రాజద్రోహం కేసు పెట్టి కొట్టినా వెనక్కి తగ్గలేదు. ఎమ్మెల్యే అయ్యాను, డిప్యూటీ స్పీకర్ అయ్యాను అని ఆర్. ఆర్. ఆర్. రిలాక్స్ కాలేదు. కొన్ని సందర్భాల్లో నేను రఘురామతో విభేదించాను. చంద్రబాబు అరెస్టు సమయంలో నాకు ట్రిపుల్ ఆర్ అండగా నిలబడ్డారు. రాజద్రోహం కేసుపెట్టి కొట్టినా వెనకడుగు వేయలేదు. తనను కొట్టిన పోలీసులకు వాహనాలు కొనిచ్చిన విశాల హృదయుడు ట్రిపుల్ ఆర్.

రాష్ట్రం చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. ప్రతినెలా నాలుగు వేల కోట్ల డెఫిషిట్ ఉంది. సవాళ్లను అవకాశంగా తీసుకుని నియోజకవర్గ అభివృద్ధి కోసం రఘురామ పనిచేస్తున్నారు. కలెక్టర్ అథారిటీగా ఉండి




డెవలప్మెంట్ ఫండ్ ఏర్పాటు చేశారు. రఘురామ, ఆయన మిత్రులు చేస్తున్న అభివృద్ధి పనులు గురించి తెలుసుకున్న తరువాత ఆశ్చర్యానికి గురయ్యాను. సుమారుగా రూ.60 లక్షలు ఖర్చు చేసి ఉండి జెడ్పి హై స్కూల్ ను రెన్నోవేట్ చేశారు. నియోజకవర్గం లో 34 స్కూల్స్ ఉంటే 31 స్కూల్స్ లో ఇప్పటికే మరమతులు పూర్తి చేసి ప్లే గ్రౌండ్స్ కూడా ఏర్పాటు చేశారు. బీసీ, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్స్ లో బెడ్స్ ఏర్పాటు చేశారు.

పోలీస్ స్టేషన్స్ ఆధునీకరణ, కొత్త వాహనాలు కూడా సమకూర్చారు. డ్రైన్స్ క్లీనింగ్, పంట కాలువలు శుభ్రం చేస్తున్నారు. సురక్షిత మంచినీరు అందించేందుకు 34 గ్రామాల్లో మైక్రో ఫిల్టర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఉండి రోడ్డు – జువ్వలపాలెం రోడ్డు ను కలిపే లింక్ రోడ్డు ను రతన్ టాటా పేరుతో రూ.2.5 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. సుమారుగా రూ. 10 కోట్లు అభివృద్ధి పనులు కోసం ఆయన, ఆయన ఫ్రండ్స్ ఖర్చు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి డిప్యూటీ స్పీకర్ రఘురామ చేస్తున్న కృషిని మంత్రి లోకేష్ అభినందించారు. రఘురామరాజు చేసిన అభివృద్ధి చూశాక మంగళగిరి ఉండితో పోటీపడాలని భావిస్తున్నా.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 07, జనవరి 2025






# తిరుమలలో చైర్మన్ ఆకస్మిక తనిఖీలు


- నాయుడి వద్ద సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు

**తిరుమల, మహానాడు:** తిరుమలలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ప్రోటోకాల్ పక్కనపెట్టి సామాన్యభక్తుడిలా శ్రీవారి ఆలయం వద్దకు చైర్మన్ వెళ్ళారు. నాదనీరాజనం వద్ద కూర్చోని అక్కడి పరిస్థితులను నిశితంగా పరిశీలించారు. ఈ సమయంలో కొంత మంది భక్తులు ఆయన వద్దకు వెళ్ళారు. తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తున్న సౌకర్యాలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక లడ్డూ, అన్నప్రాదాలు నాణ్యంగా రుచికరంగా ఉన్నాయని, పరిశుభ్రత పెరిగిందని భక్తులు తెలిపారు. భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్న చైర్మన్, అనంతరం బంగారు తిరుచ్చి వాహనసేవలో పాల్గొన్నారు.

# తల్లిగా నాకు పిల్లల సమస్య తెలుసు

- సానియా మీర్జా

**హైదరాబాద్, మహానాడు:** చిన్నారులంతా ఫోన్లు, టాబ్‌లకు, టీవీలకు అతుక్కుపోతున్నారని, అన్నం తినాలన్నా ఫోన్ ఉంటేనే తింటున్నారని, తల్లిగా నాకు ఆ సమస్య తెలుసు అని టెన్నిస్ క్రీడాకారిణి సానియా మీర్జా అన్నారు. 'సీసా స్పేసెస్'తో కలిసి సానియా ఈ ఏడాది కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. చిన్నారులకు చదువు ఒక్కటే కాదని, మంచి వాతావరణం, ఫిట్‌నెస్, మంచి ఆహారం ఎంతో అవసరమన్నారు. ఈ అంశాల్లో సీసాతో కలిసి పనిచేయనున్నట్టు పేర్కొన్నారు.







# నెలరోజుల్లో 'నామినేటెడ్' పండగ!

(మొదటిపేజీ తరువాయి..)

మాట్లాడుతూ నాయకుల పర్యటనల్లో ఎటువంటి హంగు, ఆర్భాటాలు వద్దు, అహంకారం, విచ్చలవిడితనం ప్రజలు అంగీకరించరు.

జగన్ హయంలో జరిగిన విధ్వంసం వలన రాష్ట్రానికి తీవ్ర నష్టం కలిగింది. నెలకి రూ.4 వేల కోట్ల లోటు బడ్జెట్ తో రాష్ట్రం నడుస్తోంది. ఎన్ని ఇబ్బందులు ఉన్నా పెన్షన్ ఒకే సారి



వెయ్యి రూపాయిలు పెంచాం, దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తున్నది మనమే. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే అన్న క్యాంటీన్లు తెరిచాం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఇచ్చిన ప్రతి హామీ క్రమ పద్ధతిలో అమలుకు కృషిచేస్తున్నాం. మనల్ని ప్రశ్నించే హక్కు జగన్ కు లేదు. సీపీఎస్ రద్దు చేస్తానని జగన్ హ్యాండ్ ఇచ్చారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి జె-బ్రాండ్లతో దోచుకున్నారు. తన పాలనా కాలంలో అమ్మ ఒడి మూడు ఏళ్లు మాత్రమే ఇచ్చారు. ఇవన్నీ మనం ప్రజలకు వివరించాలి. సంక్షేమ కార్యక్రమాలు అమలు, పెన్షన్ పంపిణీ లో కార్యకర్తలు భాగస్వామ్యం అవ్వాలి.

### టీడీపీలోనే కార్యకర్తలకు పెద్దపీట

కార్యకర్తలు టీడీపీలో ఇచ్చే ప్రాధాన్యం ఇతర ఏ పార్టీ ఇవ్వదు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం. ఈసారి కార్యకర్తలు ఆర్థికంగా నిలదొక్కుకునే లా సాయం అందిస్తాం. కార్యకర్తల ఆరోగ్యం కోసం కూడా ఒక కార్య క్రమం రూపొందిస్తున్నాం. కార్యకర్తల పిల్లల ఉద్యోగాల కోసం కూడా పార్టీ కార్యాలయం ద్వారా సాయం అందిం చేలా ఒక కార్యక్రమం రూపొందిస్తున్నాం. గత ఐదేళ్లలో చట్టాన్ని అతిక్రమించి అరాచకాలు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం.

మరో నెల రోజుల్లో అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తాం. గత ఐదేళ్లు క్షేత్రస్థాయిలో పని చేసిన వారికే ప్రాధాన్య తనిస్తాం. గ్రామ స్థాయి కార్యకర్త పోలిట్ బ్యూరో స్థాయికి తీసుకెళ్లేలా ఒక ఆలోచన చేస్తున్నాం. అందరూ ఒప్పుకుంటే దానిపై నిర్ణయం తీసుకుంటాం. రెండు పర్యాయాలు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఉన్న పదవి నుంచి వైదొలగి ఒక టర్మ్ ఖాళీగా అయినా ఉండాలి. ఆ మేరకు పార్టీ నిర్ణయం తీసుకుంటే నేను, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వచ్చేవిడత పదవి తీసుకోకుండా సామాన్య కార్యకర్తగా పార్టీ కోసం పనిచేయాల్సి ఉంటుంది. ఈ



విధానం ద్వారా క్షేత్ర స్థాయిలో పనిచేసే వారు పోలిట్ బ్యూరో వరకూ వచ్చే అవకాశం ఉంటుంది. దీనిపై పార్టీలో నిరంతరం చర్చ జరగాలి. అప్పుడే పార్టీ పది కాలాలపాటు వర్ధిల్లుతుంది.

### శ్రీనివాసవర్మ గృహాన్ని సందర్శించిన లోకేష్

రఘురామ నివాసం నుంచి భీమవరంలోని కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ గృహాన్ని మంత్రి లోకేష్ సందర్శిం చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఇంటి దగ్గర మూడుపార్టీల కార్యకర్తలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో గత అరాచక పాలన అంతమొందించేందుకు అన్ కండిషనల్ గా ఎన్డీయే కి మద్దతు పలికాం. అందుకే రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కూడా సహకరిస్తుంది. రాజ మండ్రి సభలో ప్రధాని ఎన్ని సీట్లు గెలుస్తాం అని అడిగితే 22 ఎంపీ సీట్లు గెలుస్తాం అని చెప్పాను, 21 సీట్లు గెలిచాం. నాటి సైకో పాలనలో మూడు పార్టీల నాయ కులు, కార్యకర్తలు నాయకులు నలిగిపోయారు.

అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే రాష్ట్రం బాగుపడు తుంది. దేశ సమగ్రత కోసం అందరూ కలిసి పనిచేయాలి. 2047 వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకు నేందుకు అందరూ ప్రధాని నాయకత్వాన్ని బలోపేతం చేయాలని లోకేష్ కోరారు.

ఈ సమావేశంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్యేలు పులివర్తి రామాంజనేయులు (భీమవరం), కామినేని శ్రీనివాస్(కైకలూరు), తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ నిబంధనలు సరళతరం

- బిల్డర్లు, డెవలపర్లు నిబంధనలు పాటించి ప్రభుత్వానికి సహకరించాలి
- రెండు రోజుల్లో భవన నిర్మాణాలకు కొత్త రూల్స్
- రెరా, టీడీఆర్‌ల పెండింగ్ దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పరిష్కరిస్తాం
- ఏపీ రెరాలో గ్రీవెన్స్ స్పెషల్ డ్రైవ్ తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి నారాయణ



**విజయవాడ, మహానాడు:**

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరగాలనేది సీఎం లక్ష్యమని, దానికనుగుణంగానే నిబంధనలు సరళతరం చేస్తున్నామని మంత్రి నారాయణ అన్నారు. రెరాలో అపరిష్కృతంగా ఉన్న పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై మంత్రి నారాయణ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. విజయవాడ పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో ఉన్న రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) కార్యాలయంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి, రెరా ఛైర్మన్ కన్నబాబు, రెరా సభ్యులు, అధికారులతో కలిసి మంత్రి ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. క్రెడాయ్, నరెడ్కో ప్రతినిధులతో పాటు బిల్డర్లు, డెవలపర్లు, ప్రజల నుంచి మంత్రి నారాయణ స్వయంగా వినతులు స్వీక రించారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పెండింగ్‌లో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో అధికారులను వివరణ అడిగారు మంత్రి. ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

### బిల్డర్లు, డెవలపర్లు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

భవనాలు, ప్లాట్లు కొనుగోలుచేసేవారు ప్రకటనలు చూసి మోసపోకుండా ఉండేలా చూడటమే రెరా లక్ష్యమని మంత్రి నారాయణ అన్నారు. కేంద్ర చట్టం ప్రకారం రాష్ట్రంలో 2016లో రెరా చట్టం అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి కేంద్రం ఇచ్చిన నిబంధనలు రాష్ట్రంలో తూ,చ.తప్పకుండా అమలుచేసేలా ముందుకెళ్తున్నామన్నారు. రెరాలో ఇప్పటి వరకూ 167 దరఖాస్తులు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్నాయి. కొన్ని దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని ఫిర్యా దులు వచ్చాయి. దీంతో ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాం.

రాష్ట్రం నలుమూలల నుంచి 30 మంది క్లయింట్లు, బిల్డర్లు, డెవలపర్లు తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చారు. ఆయా దరఖాస్తుల కు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశాం. పెండింగ్ అప్లికేషన్లు అన్నీ ఈ నెలాఖరులోగా క్లియర్ చేస్తాం. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించాం. అయితే రెరా నిబం ధనలు మరింత సరళతరం చేసేలా కమిటీ వేసి ముందుకెళ్తామని మంత్రి చెప్పారు. రెరా అనుమతులు ఆఫ్ లైన్‌లో కాకుండా ఆన్ లైన్‌లో జరిగేలా త్వరలో మార్పులు చేస్తున్నాం. 167 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా ఈనెలా ఖరుకు పరిష్కరించాలని ఆదేశించాం. గత ప్రభుత్వంలో బిల్డర్లు,డెవలపర్లుతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరగాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమని... అందుకు అనుగుణంగా భవన, లేఅవుట్ల అనుమతులను సరళతరం చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. భవన నిర్మాణాలకు సంబం ధించి కొత్తగా రూపొందించిన నిబంధనలను వచ్చే గురు వారం జారీ చేస్తామని మంత్రి చెప్పారు. బిల్డర్లు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

### ఈనెలాఖరులోగా పెండింగ్ టీడీఆర్ బాండ్లు జారీ

తణుకు, తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీలో అక్రమాలు జరగడంతో వాటితో పాటు కొన్నాళ్లపాటు అన్నిచోట్లా బాండ్ల జారీ నిలిపివేసాం... తాజాగా ఒకట్రెండు చోట్ల మినహా మిగిలిన అన్నిచోట్లా పెండింగ్ లో ఉన్న టీడీఆర్ బాండ్లను జారీ చేస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. గత మూడు రోజులుగా ప్రతి రోజూ అన్ని మున్సిపాలిటీల కమిషనర్ లతో టీడీఆర్ బాండ్ల జారీపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్టు మంత్రి చెప్పారు. తణుకులో టీడీఆర్ కుంభకోణంపై విచారణ పూర్తయిన తర్వాత సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న వాటిలో 321 టీడీఆర్ ల వెరిఫికేషన్ పూర్తయిందని, మరో 501 టీడీఆర్ ల వెరిఫికేషన్ జరగాల్సి ఉందన్నారు. విశాఖపట్నంలో 184, తిరుపతిలో 153, కర్నూలు లో 93, గుంటూరులో 120, కాకినాడలో 91, రాజమండ్రిలో 50, కడపలో 46, విజయవాడలో 30తో పాటు ఇతర కార్పొరేషన్ లలో మరి కొన్ని పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మొత్తంగా 822 టీడీఆర్ లకు సంబంధించి ఈనెలాఖరుకల్లా జారీ ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

### బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌లపై కోర్టు ఆదేశాలపై అధ్యయనం చేస్తున్నాం

రాష్ట్రంలో అనధికారిక లే అవుట్లు చాలా వరకూ ఉన్నాయని, ఎక్కడెక్కడ ఎన్నెన్ని అక్రమ లే అవుట్లు ఉన్నాయనే దానిపై ఇప్పటికే ఒక క్లారిటీ వచ్చిందని మంత్రి నారాయణ చెప్పారు. అలాంటి అనుమతులు లేని లే అవుట్ల లో ప్లాట్లు కొనడం ద్వారా కొనుగోలుదారులు అనేక ఇబ్బందులు పడతారన్నారు. మరోవైపు భవన, లేఅవుట్ల క్రమబద్ధీకరణపై కోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై అధ్యయనం చేస్తున్నట్టు మంత్రి చెప్పారు.

# ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి..)

మరల సురక్షితంగా వారి గ్రామంలో దించేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్.టి.సి. బస్సులు పర్యవేక్షణకు సంబంధించి కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని ఆర్.టి.సి. అధికారులను ఆదేశించారు.

వాహనాల పార్కింగులో ఇబ్బందులు రాకుండా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, అందరూ సహకారంతో మోదీ పర్యటన విజయ వంతం చేద్దామన్నారు.

మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మండలాల నుండి వచ్చే వాహనాలు ట్రాఫిక్ నియంత్రణపై ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని, రూటుమ్యాపు తయారు చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు యిబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పార్లమెంటు సభ్యుడు సి.ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఘనస్వాగతం పలకడానికి పూర్తి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బాధ్యతలు కేటాయించిన సిబ్బంది ప్రజలను సమీకరించి జాగ్రత్తగా తీసుకురావా లన్నారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ కార్యక్రమ ఏర్పాట్లను వివరించారు. జిల్లా నుండి 840 బస్సులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నలభై రెండు వేల మందిని సమీకరిస్తున్నామని, వారిని బస్సులలో పంపంపిస్తామని, ప్రతి బస్సుకు ఇద్దరు సిబ్బందిని బాధ్యులుగా నియమించామని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పర్యటవేక్షణ బృందాలను నియ మించామని తెలిపారు.

బస్సులు గ్రామంలో అయిదు గంటలకు ఏర్పాటు చేశా




మని, తొమ్మిది గంటలకు బయలుదేరి, మధ్యాహ్నం ఒంటి గంటకు చేరేవిధంగా ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. బస్సులో అల్పాహార ప్యాకెట్ పంపిణీ, భోజనం బస్సువద్ద ఇస్తామని తెలిపారు. సభ అనంతరం రాత్రి ఎనిమిది గంట లకు బయలు దేరి 10 గంటలకు ప్రజలను మరల వారి గ్రామంలో దింపేవిధంగా ఏర్పాట్లు చేసి, సిబ్బందిని నియ మించినట్టు జిల్లా కలెక్టరు తెలిపారు.

సమావేశంలో శాసన సభ్యుడు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయకుమార్, పంచకర్ల రమేష్ బాబు, కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, లోకం నాగమాధవి, అర్బన్‌ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవల ప్మెంటు కార్పొరేషను చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రోడ్డు డెవలప్మెంటు కార్పొరేషను చైర్మన్ ప్రగడ నాగేశ్వర రావు, కొప్పులవెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ పి.వి.జి. కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు, రెవిన్యూ డివిజినల్ అధికారులు షేక్ ఆయిషా, వీవీ రమణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాత లావాదేవీలు ఇప్పుడు చెప్పడం కుదరదు

- ఈడీ విచారణలో ఎంపీ విజయసాయి రెడ్డి



**హైదరాబాద్, మహానాడు:** కాకినాడ సీ పోర్ట్ విషయంలో ఈడీ విచారించింది.. నా స్టేట్మెంట్ ఈడి అధికారులు రికార్డ్ చేశారు. డిడి అధికారులు నన్ను 25 ప్రశ్నలు అడిగారని ఎంపీ విజయసాయి రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో ఏమన్నారంటే.. కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈడీ దర్యాప్తు చేసింది.. కేవీ రావు నాకు తెలియదు అని చెప్పాను.. అతనికి నాకు ఎలాంటి సంబంధం లేదు... కాకినాడ సీ పోర్ట్ విషయం లో కేవీ రావు కు ఎక్కడ నేను ఫోన్ చెయ్యాలేదు.. కేవీ రావు ను తిరుమలకు రమ్మని చెప్పమని చెప్పండి అని చెప్పాను.. నేను తప్పు చేస్తే ఏ శిక్ష కైనా నేను సిద్ధం.. మే నెల 2020 లో నేను ఫోన్ చేసానని కేవి రావు చెపుతున్నాడు.. కాల్ డేటా తీసి నేను కాల్ చేశాను లేదో చూసుకోవచ్చు.. నేను ఎక్కడ కూడా కేవీ రావు కు ఫోన్ చేయలేదు..

కేవీ రావును ఈడీ విచారణ కు పిలవండి అని కోరాను.. రంగనాథ్ కంపెనీని ప్రభుత్వానికి ఎవరు పరిచయం చేశారని ఈడీ ప్రశ్నించింది.. నాకు సంబంధం లేదు అని చెప్పాను.. నేను ఒక సాధారణ మైన ఎంపీని మాత్రమే.. శ్రీధర్ అండ్ సంతాన్ కంపెనీ ఎవ్వరు అపాయింట్ చేసారో నాకు తెలియదని చెప్పాను. శరత్ చంద్ర రెడ్డితో ఉన్న సంబంధాలు కూడా అడిగారు.. కుటుంబ రీలేషన్ అని చెప్పాను.. కాకినాడ సీ పోర్ట్ విషయంలో నాకు లుక్ ఔట్ నోటీసులు ఇచ్చారు..

లుక్ ఔట్ నోటీసుల పై నేను ఢిల్లీ హైకోర్టు కు వెళ్ళాను.. కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు తప్పుడు కేసు అయితే నేను సివిల్ అండ్ క్రిమినల్ సూట్ వేస్తానని ఈడీ కి చెప్పాను. విక్రాంత్ రెడ్డి తెలుసా అని అడిగారు.. విక్రాంత్ రెడ్డి తో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరుపలేదు. సండూర్ పవర్ కంపెనీలో 22 సంవత్సరాల క్రితం జరిగిన ఆర్థిక లావాదేవీలు గురించి అడిగారు. కొన్నేళ్ళ కిందట జరిగిన లావాదేవీల విషయమై ఇప్పుడు చెప్పడం కుదరదు అని చెప్పాను.

7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 07, జనవరి 2025


## బనగానపల్లెలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌ను
# సందర్శించిన మంత్రి జనార్దన్ రెడ్డి



**బనగానపల్లె, మహానాడు:** పట్టణంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను సోమవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. శిథిలావస్థలో ఆర్ అండ్ బి శాఖ భవనాన్ని కూడా ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఆ శాఖ ఈఎన్సీ నయిముల్లా, ఆర్ అండ్ బి శాఖ ఇతర ఉన్నతాధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 12 నుంచి 14 వరకు సంక్రాంతి ఉత్సవ్ 2K25 సంబరాలు

- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్




**రామచంద్రపురం, మహానాడు:** మన సంస్కృతీసంప్రదాయాలను భావితరాలకు అందించి వాటిని సంరక్షించాలనే సంకల్పంతో ఈ నెల 12 నుంచి 14 వరకూ రామచంద్రపురంలోని వీఎస్ఎం కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి ఉత్సవ్ 2K25 పేరుతో మెగా సంబరాలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి ఉత్సవ్ 2K25 గోడ పత్రికను ఆవిష్కరించి అనంతరం మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడారు. తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ చాలా ప్రత్యేకమైనదని, ఆ పండుగ ప్రత్యేకత భావితరాలకు తెలియజేయడంతో పాటు, రామచంద్రపురం నియోజకవర్గంలోని ప్రజలంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. సంక్రాంతి ఉత్సవ్ 2K25 వేడుకలు భోగి మంటలతో ప్రారంభమై మహిళలకు ముగ్గుల పోటీలు, యువతీ యువకుల కొరకు సంగీతా విభావరి, పిల్లల మనసును దోచే చూడ చక్కని ఆటలు, గోదావరి జిల్లాల ఆత్మీయ ఆతిథ్యాన్ని అందరికీ పరిచయం చేసేలా రకరకాల పిండి వంటలు, పిల్లలకు పతంగులు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, జబర్దస్త్ కామెడీ షోలు వంటి వినోదభరితమైన కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు ముగ్గుల పోటీ ఏర్పాటు చేసి బహుమతులు అందజేస్తామన్నారు.

మూడు రోజుల పండగ సంబరాల కార్యక్రమాల పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలు ఐక్యతతో, సుఖ సంతోషాలతో జీవించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేసామన్నారు. రామచంద్రాపురం పట్టణంలోని వీఎస్ఎం కళాశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగే ఈ మహా సంక్రాంతి వేడుకల్లో మహిళలు, పిల్లలు, యువతీయువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మరుగున పడుతున్న మన సంస్కృతీసంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు వారసత్వంగా అందించే ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు.

గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కూటమి మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని మహిళలు, పిల్లల కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పుస్తక పఠనంతో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, మహానాడు:** పుస్తక పఠనం ద్వారా సంపూర్ణ విజ్ఞానం వస్తుందని, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సిద్ధిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ నెల రెండోతేదీ నుండి 12 వ తేదీ వరకు విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో జరుగనున్న 35వ పుస్తక మహోత్సవాన్ని సోమవారం మంత్రి దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా దివంగత రామోజీరావు పేరుతో ఏర్పాటు చేసిన సాహిత్య వేదికపై పుస్తకంతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు.

అంతకుముందు సిద్ధార్థ కళాశాల ప్రాంగణం నుండి ఇందిరాగాంధీ స్టేడియం వరకు కొనసాగిన పుస్తక ప్రియుల పాదయాత్రలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. భాష, కళలు, సంస్కృతి పట్ల ప్రత్యేక అభిమానం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో భాషా వికాసం, కళా, సాంస్కృతిక వికాసం, పుస్తక వికాసం జరుగుతుందని మంత్రి దుర్గేష్ ఉద్ఘాటించారు. ఇందుకు ప్రతి ఒక్కరం సహకరిద్దామని పిలుపునిచ్చారు. అద్భుతంగా చదివే లక్షణమున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ పుస్తక మహోత్సవాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కు పలు పుస్తకాలు బహూకరించి ఘనంగా నిర్వాహకులు సన్మానించారు. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో,






వస్తున్న సాంకేతిక విప్లవంలో కంప్యూటర్లు, ఫోన్లు తదితర పరికరాల రూపంలో ప్రపంచం అరచేతిలో ఆవిష్కరించబడుతోందన్న మాట వాస్తవమని మంత్రి అన్నారు. అయినప్పటికీ ఏదేని ఒక విషయానికి సంబంధించిన సమగ్ర సమాచారం రావాలన్నా, పూర్వాపరాలు తెలియాలన్నా, విశ్లేషించాలన్నా, సంపూర్ణ అవగాహన కల్పించే విషయంలో పుస్తకాన్ని తలదన్నే పరికరం రాలేదన్న విషయాన్ని గ్రహించాలన్నారు.

కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, రచయిత, సుప్రసిద్ధ కవి కె.శ్రీనివాస్, కవి చంద్రశేఖర్ రెడ్డి, యువ సాహితీ వేత్త రమేష్ కార్తీక్ నాయక్, పుస్తక మహోత్సవ కార్యక్రమ నిర్వాహకులు విజయ్ కుమార్, మనోహర్ నాయుడు, బాబ్జి, విద్యార్థినీ విద్యార్థులు, పుస్తక ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక జగ్గిరెడ్డి తప్పుడు ఆరోపణలు!

- ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం, మహానాడు:** అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మండిపడ్డారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. అవినీతి పితామహులు రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, కొత్తపేటలో చిర్ల జగ్గిరెడ్డి అని విమర్శించారు. ప్రజలకు ఇసుకను ఉచితంగా పంపిణీ చేస్తుంటే అవినీతి పితామహుడు జగ్గిరెడ్డి ఇసుకలో అవినీతి జరిగిందనడం సిగ్గుచేటన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నదులలో ఇసుకను అక్రమంగా తరలించి కోట్లు గడించడమే కాకుండా అనుమతులకు విరుద్ధంగా నదులలో చెరువులను తలపించేలా ఇసుక తవ్వకాలు చేసి ఇద్దరు యువకులు ప్రాణాలు



కోల్పోవడానికి కారణమయ్యారని ఆరోపించారు.

ప్రజలకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని ప్రభుత్వం కొత్త పాలసీ తీసుకు వచ్చిందని అందులో లోటుపాట్లు ఉంటే విమర్శనాత్మకంగా స్పందిస్తే సరిచేసుకుంటామని అదుపుతప్పి మాట్లాడితే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వం హయాంలో జొన్నాడలో అవినీతి ఇసుక కొండల్లా ఇసుక గుట్టలు ఉంటే చంద్రబాబు నాయుడు సెల్ఫీ తీసుకున్నారని గుర్తుచేశారు. ప్రజలకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్న ర్యాంపుల వద్దకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సెల్ఫీ తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇకనైనా తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు మాని చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని సత్యానందరావు జగ్గారెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుల మృతి బాధాకరం

- జనసేన తరుపున ఆర్థిక సాయం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటన

**అమరావతి, మహానాడు:** కాకినాడ- రాజమహేంద్రవరం నగరాల మధ్య ఉన్న ఏడీబీ రోడ్డుపై చోటు చేసుకున్న ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన శ్రీ ఆరవ మణికంఠ, శ్రీ తోకాడ చరణ్ శనివారం రాత్రి ద్విచక్రవాహనంపై ఇళ్లకు వెళుతున్నారు. బైక్ మీద వెళ్తున్న ఆ యువకులను వేగంగా వస్తున్న వాహనం ఢీ కొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఆ యువకులు మృతి చెందారు. శ్రీ మణికంఠ, శ్రీ చరణ్ కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గత ప్రభుత్వం ఈ రోడ్డును విస్తరణ, పునర్నిర్మాణం గురించి పట్టించుకోలేదు. కనీస నిర్వహణ పనులు కూడా చేపట్టలేదు. సరైన విద్యుత్ దీపాలు కూడా లేవు. ఫలితంగా ప్రమాదాలు పెరిగాయి. రెండు నగరాల మధ్య ప్రయాణాల కోసం ప్రజలు ప్రత్యామ్నాయ రోడ్లు మీద వెళ్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏడీబీ రోడ్డు పనులు చేపట్టింది. ఈ దశలో చోటు చేసుకున్న ప్రమాదం బాధాకరం. ఈ ప్రమాదంలో మరణించిన యువకులు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుక నుంచి తిరిగి ఇళ్లకు వెళ్తున్న సమయంలో దుర్మరణానికి గురయ్యారు. ఇళ్లకు సురక్షితంగా వెళ్ళండి అని ఆ వేడుకలో ఒకటికి రెండుసార్లు చెప్పడమైంది..

జనసేన పార్టీ తరఫున మృతుల కుటుంబాలకు



రూ.5 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తాం. ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించే ఏర్పాట్లు చేయాలని నా కార్యాలయ అధికారులకు స్పష్టం చేశాను. ఇక నుంచి పిఠాపురం నియోజక వర్గ పర్యటనలకు ఏడీబీ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగించాలని నిర్ణయించుకున్నానని పవన్ తెలిపారు.



# చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

**హైదరాబాద్, మహానాడు:** దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవంతో మరొక మైలురాయి పడింది. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను భారత ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వర్చువల్ విధానంలో ప్రారంభించి జాతికి అంకితం చేశారు. సాంకేతిక అత్యాధునిక సౌకర్యాలతో రూ.413 కోట్లతో దీన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డిలు చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నేరుగా పాల్గొన్నారు. కాగా, నేటి నుంచి ఈ రైల్వే టెర్మినల్ నుంచి 13 జతల రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. ఢిల్లీ, చెన్నై, విశాఖపట్నం, కోల్ కత్తా రూట్లలో వెళ్లే రైళ్లను చర్లపల్లి మీదుగా నడిపించనున్నట్టు ఇప్పటికే అధికారులు వెల్లడించారు.



# శబరిమలకు పోటెత్తిన భక్తులు

**కేరళ:** శబరిమలకు భక్తులు పోటెత్తారు. 24 గంటల్లో లక్ష మందికి పైగా భక్తులు స్వామి దర్శనం చేసుకున్నారు. సర్వ దర్శనానికి 10 గంటలు పడుతున్నట్టు అధికారులు తెలిపారు. స్పాట్ దర్శనానికి 20 వేల టికెట్లను ట్రస్టు ఇప్పటికే జారీ చేసింది. పంబ నుంచి అయ్యప్ప సన్నిదానం వరకు భారీగా క్యూలైన్లలో అయ్యప్ప భక్తులు వేచి ఉన్నారు.

# గల్ఫ్‌లో చిక్కుకున్న మహిళకు లోకేష్ అండ!

- ఖతర్ నుంచి క్షేమంగా స్వస్థలానికి చేరిన షేక్ రషీద

**అమరావతి, మహానాడు:** ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ అన్ని విధాల అండగా నిలుస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. తమ సమస్యలను, కష్టాన్ని తెలియజేసిన వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారు. ఉపాధి కోసం ఖతర్ దేశానికి వెళ్లి ఏజెంట్ల చేతిలో మోసపోయిన శ్రీ సత్యసాయి జిల్లా కదిరికి చెందిన షేక్ రషీదను రక్షించి,




క్షేమంగా కుటుంబ సభ్యుల వద్దకు చేరారు.

బతుకుదెరువు కోసం ఖతర్ వచ్చిన తనను యజమాని అనేక చిత్రహింసలు పెడుతున్నాడని, కనీసం తినడానికి తిండి, తాగడానికి నీళు కూడా ఇవ్వడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్వదేశానికి వచ్చేందుకు టికెట్ బుక్ చేసుకున్నప్పటికీ క్యాన్సిల్ చేశారని, పాస్ పోర్ట్ కూడా లాక్కున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. తనను ఎలాగైనా రక్షించి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చాలని ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ ను వేడుకున్నారు. తక్షణమే స్పందించిన మంత్రి.. తన టీం ద్వారా రషీదను స్వదేశానికి రప్పించారు. సాయం అడిగిన వెంటనే స్పందించి స్వదేశానికి చేరేలా చొరవ చూపిన మంత్రి లోకేష్ కు రషీద ధన్యవాదాలు తెలిపారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 07, జనవరి 2025

# అక్రమ కేసుల తొలగింపునకు శ్రీకారం శుభ పరిణామం

◆ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** నియోజకవర్గంలో ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో చిన్న వివాదాల కారణంగా అమాయక ప్రజలపై పెట్టిన కేసులు తొలగించాలన్న విన్నపానికి సానుకూలంగా స్పందించిన ఎస్పీ ఏ.ఆర్.దామోదర్‌కి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆమె ఆదివారం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలుసుకొని శాంతి భద్రతలపై చర్చించారు. ఆమెతోపాటు పార్టీ యువ నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కూడా ఉన్నారు. రాజకీయాలకు అతీయుతంగా అమాయక ప్రజలపై పెట్టిన అక్రమ కేసులను తొలగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టడం శుభపరిణామం అని అన్నారు. రాజకీయాల కోసం కక్ష సాధింపులు సరికాదని లక్ష్మి అభిప్రాయపడ్డారు.



నియోజకవర్గంలో ఉన్న అక్రమ కేసులు, అమాయకులపై ఉన్న కేసులు, రాజకీయ కక్షలతో కూడిన కేసులు, అమాయకులపై రౌడీ షీట్లను, రైతులపై, కూలీలపై ఉన్న బైండోవర్ కేసులను తొలగించేందుకుఆలోచన చేయాలని ఎస్పీని లక్ష్మి కోరారు.



## కేంద్ర మంత్రి కుమార స్వామితో
# మంత్రి టీజీ భరత్ భేటీ

**న్యూఢిల్లీ:** కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి కుమార స్వామి, ఉక్కు శాఖ కార్యదర్శితో ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ సమావేశం అయ్యారు. ఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో ఆర్సెలార్ మిట్టల్‌కు ఐరన్ ఖనిజం సరఫరాపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి ఎంతో సానుకూలంగా స్పందించినట్టు మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఈ ఒప్పందం సులభతరం చేయడంలో సహకరించినందుకు కేంద్ర మంత్రి కుమార్ స్వామికి భరత్ కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి డైనమిక్ నాయకత్వానికి, దార్శనికతకు ఈ ప్రగతి నిదర్శనమని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెరిగేలా కృషి చేస్తామని టీజీ భరత్ చెప్పారు.

# 'దర్శి'లో రోడ్ల మంజూరుకు సహకరించండి

● కలెక్టర్‌ను కోరిన డాక్టర్ లక్ష్మి

**దర్శి, మహానాడు:** కలెక్టర్ తమీమ్ అన్సారియాని ప్రకాశం కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మర్యాదపూర్వకంగా కలుసుకొని సమస్యలపై విన్నవించారు. లక్ష్మితో పాటు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కూడా ఉన్నారు. నియోజకవర్గంలో ముఖ్యంగా దర్శి,



దొనకొండ మండలాలలో అనేక ఎస్సీ, ఎస్టీ కాలనీలలో రోడ్లు నిర్మించాల్సి ఉందని కలెక్టర్‌కు వివరించారు. వెంటనే సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసేందుకు ఉపాధి హామీ పథకం కింద లేదా ఇతర నిధుల కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆర్ అండ్ బి రోడ్ల లింకులు కూడా గ్రామాలకు కలిసే విధంగా ఉన్న రోడ్ల నిర్మాణాలు కూడా పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అన్నా క్యాంటీన్ ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ సహ కారాలు అందించాలని కలెక్టర్‌ని లక్ష్మి కోరారు. ఆయా అభివృద్ధి కార్యక్రమాల ముందుకు తీసుకెళ్లేందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్టు లక్ష్మి మీడియాకు తెలిపారు.

# మద్యం అక్రమ వ్యాపారంపై ఉక్కుపాదం!

● ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దావ్ శర్మ

**కోరాపుట్:** మద్యం అక్రమ వ్యాపారులకు పెద్ద దెబ్బగా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దావ్ శర్మ భారీ అంతర్-రాష్ట్ర రైడ్‌కు మార్గ నిర్దేశం వహించారు. ఫలితంగా పెద్ద మొత్తంలో అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుని, నాశనం చేశారు. పండుగల సీజన్‌లో ఒడిశా నుండి ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాలకు అక్రమ మద్యం రాకను అరికట్టడానికి ఆంధ్రప్రదేశ్, ఒడిశా ఎక్సైజ్ శాఖల మధ్య సమన్వయ ప్రయత్నంలో భాగంగా సోమవారం ఈ దాడి నిర్వహిం



చారు. ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలోని మూడు సరిహద్దు గ్రామాల్లో నిర్వహించిన ఈ దాడిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 54 మంది, ఒడిశాకు చెందిన 21 మంది మొత్తం 75 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఈ దాడిలో 8400 లీటర్లవాష్, 80లీటర్ల అక్రమ మద్యం ధ్వంస మయ్యాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దావ్ శర్మ ఆదేశాలు, ఒడిశాలోని బ్రహ్మపూర్ డీసీ, విజయనగరం డీసీ మధ్య సమన్వయం, సహకారం ద్వారా దాడి విజయ వంతమైంది. పండుగల సీజన్ జోరందుకోవడంతో, వేడుకలు సురక్షితంగా, ఎటు వంటి సంఘటనలు జరగకుండా చూసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.





# ఆరోగ్యం కోసం ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట




● కుప్పంలో సీఎం చంద్రబాబు నాయుడు హామీ

**కుప్పం, మహానాడు:** రానున్న అయిదేళ్ళలో కుప్పం నియోజక వర్గంలో ప్రకృతి వ్యవసాయాన్ని పూర్తి స్థాయిలో అనుసరించేలా చర్యలు.. ఈ నియోజక వర్గం ను ఆదర్శ నియోజక వర్గం గా మారుస్తాం... ప్రకృతి వ్యవసాయం పై చాలా అధ్యయనాలు చేశారు. పాలేకర్‌తో సమావేశాలు నిర్వహించాం.

పెద్దలు చేసిన సైన్స్‌ను తిరిగి కొనసాగిస్తున్నామని కుప్పం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. ప్రకృతి వ్యవసాయం కుప్పం విజన్ డాక్యుమెంట్ 2029 ని లాంఛనంగా ప్రారంభించి, సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు వారితో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింతగా ముందుకు తీసుకొని వెళ్లేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు రైతు సాధికార సంస్థ ముఖ్యమంత్రి సమక్షంలో ఎంఓయూ చేసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఏమన్నారంటే... అనుభవాల్ని తీసుకొని పర్ఫెక్ట్ గా చేయాలి.. అందరి ఆరోగ్యం కోసం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ట్లు రైతులు తెలపడం సంతోషం.. రైతు సాధికార సంస్థ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రైతులకు అవసరమైన సేవలు అందిస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ నిమిత్తం మార్క్ ఫెడ్‌తో సమన్వయం చేసుకొని వెళ్ళండి.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజ శేఖర్, రాస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ డా.మీనేశా, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఢిల్లీ రావు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్,




కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ జి.విద్యాధరి, కడ పీడీ వికాస్ మర్మత్, ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ, రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, టీటీడీ బోర్డు మెంబర్ శాంతారాం, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.









# కార్పొరేట్ ధీటుగా బీసీ బిడ్డలకు కంప్యూటర్ విద్య

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
● మోపిదేవి ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన మంత్రి
● తొలి విడతగా 25 స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు
● త్వరలో మరో 22 రెసిడెన్షియల్ స్కూల్లో...
● ఒక్కో ల్యాబ్ రూ.25 లక్షలతో ఏర్పాటు : మంత్రి సవిత

**మచిలీపట్నం/మోపిదేవి:** కార్పొరేట్ కు ధీటుగా బీసీ రెసిడెన్షియల్ స్కూళ్ల విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. మోపిదేవి ఎంజేపీ బాలుర రెసిడెన్షియల్ స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ ను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో కలిసి మంత్రి సవిత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో 107 రెసిడెన్షియల్ స్కూళ్లు ఉన్నాయన్నారు. వాటిలో మొదటి విడతగా 25 ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూళ్లో కంప్యూటర్ ల్యాబ్ లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఒక్కో ల్యాబ్ ను రూ.25 లక్షలతో ఏర్పాటు చేశామన్నారు. ఈ కంప్యూటర్ ల్యాబ్ లో 25 కంప్యూటర్లతో పాటు ప్రింటర్, జెరాక్స్ మిషన్ ఏర్పాటు చేశామన్నారు.

త్వరలో మరో 22 రెసిడెన్షియల్ స్కూళ్లో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూళ్లలోనూ కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో కూడా ఇటువంటి ల్యాబ్ లు ఉండవన్నారు. బీసీ విద్యార్థులకు డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకురాడానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

కార్పొరేట్ విద్యా సంస్థల మాదిరిగా ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూళ్లకు డిమాండ్ ఉందన్నారు. అందుకు కారణం నాణ్యమైన విద్య అందించడమేనన్నారు. ప్రభుత్వం అందిస్తున్నసౌకర్యాలను వినియోగించుని, గత ఏడాది మాదిరిగానే వచ్చే టెన్త్,




ఇంటర్ పరీక్షల్లోనూ వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ, సాంకేతిక విద్య బీసీలకు దగ్గర చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడును కొనియాడారు.

## క్రీడలతో భవిష్యత్తుకు భరోసా

క్రీడలతో కేవలం శారీరక, మానసిక ఉల్లాసమే కాకుండా భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని మంత్రి సవిత తెలిపారు. మోపిదేవి ఎంజేపీ బాలుర రెసిడెన్షియల్ స్కూల్లో జరుగుతున్న బీసీ రెసిడెన్షియల్ స్కూళ్ల జోనల్-2 క్రీడా పోటీలను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి మంత్రి తిలకించారు. పెద్దాపురం, కరప టీమ్ మధ్య కబడ్డీ సెమీ ఫైనల్ పోటీని మంత్రి ప్రారంభించారు. అనంతరం క్రీడా పోటీలకు తరలొచ్చిన తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా క్రీడాకారులను మంత్రి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు ఎంతోముఖ్యమన్నారు. ఆటలు కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాదని, క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ సౌకర్యం ఉందని తెలిపారు. ఈవిషయాన్ని దృష్టిలో పెట్టుకుని, కాలక్షేపానికి కాకుండా ప్రతిభ చాటేలా క్రీడల్లో రాణించాలన్నారు.

ఈ సందర్భంగా షటిల్ బ్యాడ్మింటెన్ డబుల్స్ లో గెలుపొందిన బాలుర, బాలికలకు ట్రోఫీలను మంత్రి సవిత ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూళ్ల కార్యదర్శి కృష్ణమోహన్, ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, విద్యార్థులు, ఎంజేపీ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

09
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 07, జనవరి 2025

# రేవంత్‌వి చిల్లర చేష్టలు



- రైతు భరోసా 12 వేలని చావుకబురు చల్లగా చెప్పారు
- ఫార్ములా వన్ కు ముందే గ్రీన్ కో ఎలెక్టోరల్ బాండ్స్ ఇచ్చింది
- అబద్దానికి అమ్మ , అయ్య ఎవరుండరు
- మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ ,గాదరి కిషోర్ కుమార్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు

రేవంత్ రెడ్డి హామీలు అమలు చేయలేక కొత్త చిక్కులు కొని తెచ్చుకున్నాడు. ప్రతి విషయంలో రేవంత్ బొక్కా బోర్లా పడుతున్నారు. రైతు భరోసా 12 వేలని చావు కబురు చల్లగా చెప్పారు.

రైతుల ఆగ్రహం నుంచి దృష్టి మరల్చేందుకు రేవంత్ కే టీ ఆర్ కు ఏసీబి నుంచి నోటీసు ఇప్పించారు. రేవంత్ వి చిల్లర చేష్టలు

రేవంత్ పనికి మాలిన చెత్తవార్తలు మీడియా కు లీకుల రూపం లో ఇస్తున్నారు. తన మామ సంవత్సరీకం ఉన్నప్పటికీ ఏసీబి విచారణ కు హాజరయ్యేందుకు కే టీ ఆర్ వెళ్లారు. లాయర్ ను అనుమతించక కే టీ ఆర్ ను పోలీసులు 45 నిముషాలు రోడ్డుపై నిలబెట్టారు. పట్నం నరేందర్ రెడ్డి విషయం లోనూ రేవంత్ రెడ్డి ఇలాగే వ్యవహరించారు. విచారణాధికారే కే టీ ఆర్ దగ్గరకు వచ్చి ఆయన నుంచి లేఖ తీసుకోవడం తో రేవంత్ రెడ్డి బొక్కా బోర్లా పడ్డారు.

తన వ్యూహం బెడిసి కొట్టేసరికి రేవంత్ ఎలెక్టోరల్ బాండ్స్ విషయాన్ని ఏదో కొత్తగా కనిపెట్టినట్టుగా మీడియా కు లీకులు ఇచ్చారు. ఇందులో కొత్త ఏముంది? ఎలెక్టోరల్ బాండ్స్ పబ్లిక్ డొమేన్ లో ఉన్నవే. గ్రీన్ కో కంపెనీ అన్ని పార్టీ లకు ఎలెక్టోరల్ బాండ్స్ ఇచ్చింది. కాంగ్రెస్ కు కూడా 27 కోట్ల రూపాయలు విరాళాలు ఇచ్చింది. రేవంత్ తన పరువు పోతుందని ఈ డైవర్షన్ రాజకీయం తెరపైకి తెచ్చారు.

ప్రజలకు జ్ఞాపక శక్తి తక్కువ అనే భ్రమల్లో రేవంత్ అనుకుంటున్నారు. ప్రజలకు అన్నీ విషయాలు తెలుసు ..రేవంత్ రెడ్డి. ఏసీబీ పేరిట కాకుండా సీఎంఓ లీకులు ఇచ్చిందని మీడియా చెబితే బాగుంటుంది. రేవంత్ ఏదీ చెబితే అది వార్తగా ఇవ్వడం మీడియా కు తగదు. సీఎం ఆఫీసు ఇచ్చిన ప్రతి చెత్త వార్తను ప్రచురించడం ప్రసారం చేయడం తగదు.

రైతు భరోసా నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ చిల్లర వేషాలు వేస్తున్నారు. ఏసీబీ హై కోర్టు ముందుంచిన 200 పేజీల రిపోర్ట్ లో గ్రీన్ కో ప్రస్తావన ఎందుకు లేదు ? ఫార్ములా వన్ కు ముందే గ్రీన్ కో ఎలెక్టోరల్ బాండ్స్ ఇచ్చింది. రేవంత్ రెడ్డి పై రైతుల్లో తిరుగుబాటు మొదలైంది కనుక ఈ చిల్లర ప్రయత్నాలు చేస్తున్నాడు.

ఫైళ్లు ప్రభుత్వం దగ్గర ఉంటాయి ..కే టీ ఆర్ ఫైళ్లు తీసుకు రావాలంటే ఎక్కడ తీసుకొస్తారు ? పోలీసులు చట్ట వ్యతిరేకంగా పని చేయడం బంద్ చేయాలి. రేవంత్ రెడ్డి బురదలో పడి ఆ బురదను ఇతరులకు అంటిస్తున్నారు. చాలా కంపెనీ లు చాలా పార్టీలకు ఎలెక్టోరల్ బాండ్స్ ఇచ్చాయి ..ఇందులో దాపరికం లేదు. ఇందులో చర్చే అనవసరం.

గ్రీన్ కో బాండ్ల విషయం పనికి మాలింది. ఫార్ములా వన్ కేసే చెత్త కేసు. అబద్దానికి అమ్మ , అయ్య ఎవరుండరు. గ్రీన్ కో వార్త కూడా అంతే. కే టీ ఆర్ ఓ హీరో లా ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఇప్పుడు జరిగే విచారణలన్నీ తోలు బొమ్మలాట విచారణలే. రైతులు తప్పుడు వార్తల ట్రాప్ లో పడొద్దు.

# దేవాలయాలను నిర్వహించుకునే సత్తా హిందువులకు వుంది

- కోటేశ్వర శర్మ



విజయవాడ: మన ఆలయాలను మన సంప్రదాయం ప్రకారమే నిర్వహించుకుందామని విశ్వ హిందూ పరిషత్ కేంద్రీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి కోటేశ్వరశర్మ అన్నారు. దేవాలయాల వంశపారంపర్య ధర్మకర్తలు, అర్చకులు, అక్కడి భక్తులు కలిసి ఉమ్మడిగా సహకారభావంతో, భక్తితో ఆలయాలు నిర్వహించుకుంటాం. అందులో ప్రభుత్వ జోక్యం ఉండనక్కరలేదని, దానికి అయోధ్య దేవాలయమే ఓ ఉదాహరణ అని వివరించారు. స్వయం ప్రతిపత్తి ఇవ్వాలనే డిమాండ్ తో దేశవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా మొదటగా విజయవాడ సమీపంలోని కేసరపల్లి వద్ద విశ్వహిందూ పరిషత్ ఆదివారం హైందవ శంఖారావం నిర్వహించింది.

ఒకరోజులో రెండున్నర లక్షల భక్తులకు దర్శనాలు సాఫీగా అయోధ్యలో జరుగుతుంటే అలాంటి వ్యవస్థను మన ఊళ్ళో మన ప్రజలు, మన భక్తులు కలిసి ఎందుకు ఏర్పాటు చేసుకోలేము? చేసుకోగలమని ధీమా వ్యక్తం చేశారు. దేవాలయాల వంశపారంపర్య ధర్మకర్తలు, అర్చకులు, అక్కడి భక్తులు కలిసి ఉమ్మడిగా సహకారభావంతో, భక్తితో ఆలయాలు నిర్వహించుకుంటామని, అందులో ప్రభుత్వ జోక్యం ఉండనక్కరలేదని తేల్చి చెప్పారు.

దేవాలయాలకు ఒకేరకమైన కేంద్రీకృత నిర్వహణా పద్ధతి లేదని, ప్రతీ దేవాలయానికీ స్థానిక ఆచార సంప్రదాయాలు, రీతి రివాజులూ ఉంటాయన్నారు.కాబట్టి స్థానిక పెద్దలతో ధార్మిక ట్రస్టుల ఏర్పాటుతో ఆలయాలను నిర్వహించాలి అనే విహెచ్‌పి కోరుకుంటోందన్నారు. ఆ మేరకు ఒక ముసాయిదాను తయారుచేశామని పేర్కొన్నారు. ప్రతీ దేవాలయానికీ తనదైన ఆగమశాస్త్రం, సంప్రదాయం ఉన్నాయి. ఆ పద్ధతుల్లో గుడులను నిర్వహించాలి. ఆ పద్ధతిలో దేవాలయాల నిర్వహణ స్వతంత్రంగా జరగాలన్నారు.

దేవాలయాల నిర్వహణ ఎవరు చేస్తారు విహెచ్‌పియా, ఆర్ఎస్ఎస్ ఆ అని అడుగుతున్నారని, హిందూ సమాజం నిర్వహిస్తుందని, హిందూ సమాజానికి ఆ శక్తి ఉందని స్పష్టం చేశారు.ధనానికి లోటు లేదు. నిర్వహణా సామర్థ్యానికి లోటు లేదు. హిందువుల్లో అన్ని రకాల శక్తియుక్తులు కలిగినవారు ఉన్నారన్నారు.

కొన్ని రోజుల క్రితం జీయర్ స్వామీజీ దేవాలయాల విషయంలో నిరహార దీక్ష చేపట్టారని,ఆ రోజు నుంచీ ఆంధ్రలో దేవాలయాలను ప్రభుత్వం పెత్తనం నుంచి వెనక్కు తీసుకోవాలన్న ఉద్యమం మొదలైందన్నారు. ఆరోజు జియ్యరు స్వామి, పెజావర్ స్వామి ప్రారంభించిన దీక్షను హిందూ సమాజం సరిగ్గా అర్ధం చేసుకోలేదని, తర్వాత తిరుపతిలో మార్పు చేర్పుల మీద చిన్నజీయర్ స్వామి పెద్ద ఉద్యమం ప్రారంభించారని, ఆ ఉద్యమం సఫలం కాలేదనిపించిందని, అందరూ కలసి చేద్దామనుకున్నా సాధ్యం కాలేదన్నారు.

తర్వాత కమలానంద భారతి స్వామీజీ రంగప్రవేశం చేసారు. ఊరూరా జనజాగ్రుతి చేశారని, రథయాత్రతో రాష్ట్రంలో ప్రతీ దేవాలయం గురించి వివరాలు సేకరించారన్నారు. ప్రతీ దేవాలయాల ఆస్తుల వివరాలు, వాటిలో అన్యాక్రాంతం అయిన వివరాలు సేకరించారు. దేవాలయాల్లో ఆస్తుల వివరాలతో బోర్డులు పెట్టించింది ఆయనే అని తెలిపారు.అలా ఈ ఉద్యమానికి ఎప్పుడో పునాది పడింది.విహెచ్‌పి ఆవిర్భావ సమయం నుంచే దేవాలయాల విముక్తి గురించి ఉద్యమాల నిర్మాణం ప్రారంభించిందని తెలిపారు.

బ్రిటిష్ ప్రభుత్వం 1959లో తమిళనాడు ఎండోమెంట్స్ చట్టం రూపొందించారని, ఈస్టిండియా కంపెనీ, తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం చేసిన చట్టాల ద్వారా ఆలయాల నిధుల దుర్వినియోగం ప్రారంభమైందని తెలిపారు.ఆ తర్వాత తమిళనాడు, దాని ఆధారంగా ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖలు ఏర్పడ్డాయి. అప్ప ట్లోనే సుప్రీంకోర్టు ఎండోమెంట్స్ చట్టాలు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టంగా చెప్పాయన్నారు..



# వాంకిడీ ఆశ్రమ పాఠశాలలో విషాహారం తిని మృతిచెందిన బాలిక కుటుంబ సభ్యులకు కవిత పరామర్శ

- రూ. 2 లక్షల ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్సీ కవిత
- వాంకిడిలో ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల రహదారి గుండా ఎమ్మెల్సీ కవిత కాన్వాయి రాకుండా బారికేడ్లు పెట్టి అడ్డుకున్న పోలీసులు
- పోలీసులకు, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్ మధ్య వాగ్వాదం
- బిఆర్ఎస్ నేతల ఆందోళనలతో వాంకిడి మండలం దాబా గ్రామానికి వేరే దారి గుండా అనుమతించిన పోలీసులు

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వాంకిడీ ఆశ్రమ పాఠశాలలో విషాహారం తిని మృతిచెందిన బాలిక శైలజ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. గతంలో నిమ్స్ ఆస్పత్రిలో శైలజ చికిత్స పొందే క్రమంలో ఎమ్మెల్సీ కవిత పరామర్శించిన విషయం తెలిసిందే. చికిత్స పొందుతూ శైలజ మరణించిన విషయం తెలిసి చలించిన ఎమ్మెల్సీ కవిత ... ఆ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు.

దాంతో అప్పుడు ప్రకటించిన రూ. 2 లక్షల ఆర్థిక సాయాన్ని స్వయంగా బాలిక నివాసానికి వెళ్లి అందించారు. శైలజ కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మీ, అనీల్ జాదవ్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యం

- ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు
- ఘనంగా ప్రారంభమైన విజ్ఞాన్ స్రవంతి క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు


గుంటూరు,మహానాడు

రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు. స్థానిక గుంటూరు నగరం పెదపలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే 'విజ్ఞాన్ స్రవంతి క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు-2025' ఘనంగా ప్రారంభించారు. తొలిరోజు సోమవారం కబడ్డీ, క్రికెట్ వంటి క్రీడాంశాలతో పాటు నృత్యం, సంగీతం, సాహిత్యం, చిత్రలేఖనం వంటి అంశాల్లో పోటీలు నిర్వహించారు. తొలిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చిందని తెలియజేసారు. స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఒలింపిక్స్ క్రీడల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.7 కోట్లు నగదు ప్రోత్సాహకంతో పాటు గ్రూప్-1 ఉద్యోగాన్ని తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఆసియా క్రీడలు, ఖేలో ఇండియా.. తదితర క్రీడల్లో సత్తాచాటిన వారికి అందుకు అనుగుణంగా పారితోషికాలు అందిస్తుందని వెల్లడించారు. క్రీడాకారులకు చేయూతనంది చాలనే ఉద్దేశంతో ట్రస్ట్ బోర్డు ఏర్పాటు, స్పోర్ట్స్ మెటీరియల్ అందుబాటులోకి తేవడం, ఇన్సెంటివ్స్ అందించడం, ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించడంతో పాటు తగిన శిక్షణ అందించాలనే అంశాలను స్పోర్ట్స్ పాలసీలో చేర్చినట్లు వివరించారు. అలాగే ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ శాతాన్ని తమ ప్రభుత్వం పెంచిందని.. క్రీడల్లో సత్తాచాటిన వారికి డైరెక్ట్ యూనిఫామ్ జాబ్స్ అందించేలా చర్యలు తీసుకుందని తెలిపారు. అమరావతి ప్రాంతంలో ఒకే చోట అన్ని క్రీడలను ఆడే విధంగా జాతీయ



స్థాయి ప్రామాణాలతో కూడిన అమరావతి స్పోర్ట్స్ క్యాపిటల్‌ను తీసుకురావాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని వెల్లడించారు. ప్రతి స్కూల్‌కి కూడా గ్రౌండ్ ఉండాలని జీవో జారీ చేయడం జరిగిందని తెలిపారు. క్రీడలంటే కేవలం ఆటలే కాదు.. క్రీడలు ఆత్మగౌరవానికి సంబంధించినవని, దేశం ప్రతిష్టను పెంచేవని చెప్పారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటుగా క్రీడలు, ఇతర రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చి వారి విద్యాభివృద్ధికి, ఉజ్వల భవిష్యత్‌కు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

విద్యార్థులందరూ కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలన్నారు. ఎల్లప్పుడూ భవిష్యత్తు ప్రయత్నాలకు సంబంధించి మిమ్మల్ని మీరు సిద్ధంగా ఉంచుకోండి. నేర్చుకునే క్రమంలో ఉండటానికి ప్రయత్నించండి. ఎప్పటికప్పుడు మీరు మిమ్మల్ని అప్‌డేట్ చేసుకుంటూ ఉండండని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీ.అనురాధ, నిరుల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.రాధిక, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# తెలంగాణలో 370 కిలోమీటర్ల మేర రీజనల్ రింగ్ రోడ్

- మెట్రో రైల్ ఫేజ్-2 కు పూర్తి సహకారం అందించాలి
- చర్లపల్లి టెర్మినల్ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: భారతదేశ అభివృద్ధికి రైల్వేల అభివృద్ధి చాలా కీలకం. తెలంగాణ లాంటి రాష్ట్రాల అభివృద్ధి కూడా రైల్వేల అభివృద్ధిపైనే ఆధారపడి ఉంది. హైదరాబాద్‌లోని చర్లపల్లిలో కొత్త టెర్మినల్, స్టేషన్‌ను పూర్తి చేసినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు. ఒక ట్రిలియన్ డాలర్ జిడిపి ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం.

భారత దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి ఇది ఉపయోగపడుతుంది. హైదరాబాద్ నుంచి బందర్ పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే, డైరెక్ట్ రైల్వే నిర్మాణానికి కేంద్రం సహకరించాలని కోరుతున్నాం. తెలంగాణలో 370 కిలోమీటర్ల మేర రీజనల్ రింగ్ రోడ్ ను నిర్మించబోతున్నాం. రీజనల్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రైల్ నిర్మాణంలో కేంద్రం పూర్తిగా సహకరించాలని కోరుతున్నాం.

హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 కు పూర్తి సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

వికారాబాద్ నుంచి కృష్ణా రైలు మార్గాన్ని, కల్వకుర్తి నుంచి మాచర్ల మధ్య కొత్త రైల్వే లైన్లు, డోర్నకల్ నుంచి రెండు లైన్ల ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

## తెలంగాణను కించపరిచేలా
# రేవంత్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు

మాజీ ఉద్యోగ సంఘాల జాక్ చైర్మన్ దేవి ప్రసాద్

హైదరాబాద్: వీరోచిత పోరాటాలతో, విద్యార్థుల, యువకుల అసమాన త్యాగాలతో, సబ్బండ వర్గాల పోరాట పటిమతో, కెసిఆర్ నాయకత్వంలో దేశ రాజకీయాలను శాసించి, ఒప్పించి, తెచ్చుకున్న తెలంగాణ ను కించపరిచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ఉద్యోగుల పరిస్థితి బాగుండేదని అనడం తీవ్రంగా ఖండిస్తున్నాం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేళ్ల కాలంలో రెండు సార్లు పి ఆర్ సి 73 శాతం (43 ప్లస్ 30) ఇచ్చి దేశం లోనే అగ్రభాగాన నిలబెట్టిన చరిత్ర తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ ప్రభుత్వం అని రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలి.



ఎన్నికల మేనిఫెస్టో లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే పెండింగ్ లో ఉన్న డిఏ లను విడుదల చేస్తామని, ఆరు నెలలలో పి ఆర్ సి అమలు చేస్తామని చెప్పి మోసం చేసింది కాంగ్రెస్ కాదా? 317 go ను సవరించి న్యాయం చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయకుండా మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్య ఛాయ తాగే సమయం చాలు పరిష్కారానికి అని చెప్పి, ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రయత్నం చేయండి సార్ అని గత నెల రోజులుగా సమ్మె చేస్తున్న ఉద్యోగులను మోసం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? ఆశా వర్కర్లకు, అంగన్వాడీ టీచర్లకు, ఐకేపీ ఉద్యోగులకు,పంచాయత్ పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచుతామని,రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉందని అనడం విడ్డూరం, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యోగుల పరిస్థితి గతం కంటే మెరుగ్గా ఉందనే విషయం ఏ ఉద్యోగి ని అడిగినా తెలుస్తుంది.

ఉద్యోగుల పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దిగజారింది ఉమ్మడి రాష్ట్రం అయినా తెలంగాణ రాష్ట్రంలో అయినా అనే మాట వాస్తవం, ఉద్యోగుల వేతనాలకు పెన్షన్లకు నెలకు 6500 కోట్లు ఖర్చు అవుతుంది అని అబద్ధాలు చెప్పి ఇవ్వాలిసిన డి ఏ, పీఆర్సీ ఎగ్గొట్టడానికే, ఉద్యోగుల పై పెడుతున్న నెల ఖర్చు 4300 కోట్లు మాత్రమే,రిటైర్ మెంట్ అయిన ఉద్యోగులకు ఇవ్వాలిసినా ప్రయోజనాలు ఇవ్వకుండా వేధిస్తున్నది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాదా, ఇప్పటికైనా ఉద్యోగుల సమస్యల పరిష్కారం గురించి ఆలోచించండి, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 07, జనవరి 2025

## యష్ టాక్సిక్ గ్లింప్స్ రిలీజ్

రాకింగ్ స్టార్ యష్.. కె.జి.యఫ్ ఫ్రాంచైజీ చిత్రాలతో గ్లోబల్ రేంజ్ స్టార్ డమ్‌ను సొంతం చేసుకున్న కథానాయకుడు. ఈ సినిమాతో అన్నీ రికార్డులను క్రాస్ చేసి సరికొత్త రికార్డులను క్రియేట్ చేశారు యష్. తాజాగా ఈయన కథానాయకుడిగా నటిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్' . తాజాగా ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. రా లుక్‌తో కనిపిస్తోన్న పోస్టర్‌లో తెలియని రహస్యమేదో దాగుందని అర్థమవుతుంది. యష్ పుట్టినరోజు సందర్భంగా ఓ సర్‌ప్రైజ్ ఉంటుందని మేకర్స్ పోస్టర్ ద్వారా ప్రకటించారు. యష్ తన సోషల్ మీడియాలో పోస్టర్‌ను పోస్ట్ చేసి, అతన్ని పరిచయం చేయబోతున్నాం అంటూ రాశారు. పోస్టర్‌ను గమనిస్తే టక్సెడో, ఫెడోరా డ్రెస్‌లో యష్ ఓ వింటేజ్ కారుని అనుకుని స్టైల్‌గా సిగరెట్ తాగుతున్నారు. 'అతని అంతులేని ఉనికి మీ అస్తిత్వానికి సంక్షోభం' అనే ట్యాగ్ లైన్ అతని నిగూఢమైన ప్రయాణాన్ని తెలియజేస్తోంది. పోస్టర్ ఇంటర్నేషనల్ లుక్‌లో కనిపిస్తోంది. యష్ రాబోతున్న సినిమా



'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్'పై అంచనాలను పెంచుతోంది. యష్ పుట్టినరోజు సందర్భంగా జనవరి 8 ఉదయం 10 గంటల 25 నిమిషాలకు సర్‌ప్రైజ్‌నిస్తామిన ఈ సందర్భంగా మేకర్స్ తెలియజేశారు.



## భారతీయ సినీ చరిత్రలో రికార్డులను తిరగరాసిన పుష్ప-2

ఇండియన్ బాక్సాఫీస్‌పై పుష్పరాజ్ రూల్.. రూ.1831 కోట్ల వసూళ్లతో ఇండియన్ సినీ చరిత్రలో సరికొత్త రికార్డు! డిసెంబరు 4న ప్రీమియర్స్ షోస్‌తో ఇండియన్ బాక్సాఫీస్‌పై మొదలైన 'పుష్ప-2' ది రూల్ వసూళ్ల రికార్డుల పరంపర సరికొత్త అధ్యాయాన్ని సృష్టించింది. కేవలం 32 రోజుల్లోనే భారతీయసినీ చరిత్రలో ఇండియాలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా కొత్త రికార్డును క్రియేట్‌చేసింది. కేవలం 32 రోజుల్లోనే రూ. 1831 కోట్ల రూపాయాలు వసూలు చేసి పుష్ప ది రూల్ భారతీయ సినీ చరిత్రలో తన పేరు మీద తిరగరాసుకుంది. రూ. 1810 కోట్ల రూపాయాలు వసూలు చేసిన బాహుబలి-2 వసూళ్లను క్రాస్ చేసి పుష్ప-2 కొత్త రికార్డును క్రియేట్ చేసింది. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల కలయికలో రూపొందిన పుష్ప-2 ది రూల్..ఈ సన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో కలిసి ఈ ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమాను నిర్మించింది.

విడుదలకు ముందే ప్రీరిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ చిత్రం  సినిమా విడుదల రోజు ప్రీమియర్‌స్ నుంచే సన్సేషనల్ బ్లాకబస్టర్ అందుకుంది. అల్లు అర్జున్ నట విశ్వరూపంకు, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్.. ప్రపంచ సినీ ప్రేమికులు ఫీదా అయిపోయారు. ముఖ్యంగా ఇండియాలో ఈ చిత్రం సృష్టించిన రికార్డుల పరంపరకు ఆకాశమే హద్దుగా ఉంది. సినిమా తొలి రోజు నుంచే 32 రోజు వరకు  వసూళ్లలో వరుసగా ఇండియా ఆల్‌టైమ్ రికార్డులు సృష్టించిన తాజాగా ఈ చిత్రం కేవలం 32 రోజుల్లో 1831 కోట్లు వసూలు చేసి ఇండియా చరిత్రలో ఆల్‌టైమ్ రికార్డు సృష్ఠించింది.

## 'ఐడెంటిటీ' కేవలం 4 రోజుల్లో కోట్లు వసూలు

2024 సంవత్సరం మలయాళ సినిమాకి ఒక మైలురాయిగా నిలిచింది, అనేక సినిమాలు బాక్సాఫీస్ వద్ద 50 కోట్లు



మరియు 100 కోట్ల మార్కులను దాటాయి.

మంజుమ్మల్ బాయ్స్, ఏఆర్ఎం, ఆవేశం, కిష్కింద కాండమ్, గురువాయూర్ అంబలనాడాయిల్, వాజా, ఆడు జీవితం, అన్వేషిప్పిన్ కండెతుమ్, ఓస్లర్, భ్రమయుగం, వఙ్ఙంగళ్ శేషం, ప్రేమలు మరియు అనేక ఇతర సినిమాలు బాక్సాఫీస్ వద్ద గణనీయమైన ప్రభావం చూపాయి. "మార్కో" విడుదలతో బాక్సాఫీస్ హంగామా తారాస్థాయికి చేరుకుంది. మంజుమ్మెల్ బాయ్స్, ఏఆర్ఎం, ఆవేశం మరియు ప్రేమలు వంటి సినిమాలు ఇతర రాష్ట్రాలలో మలయాళ సినిమాకి కొత్త మార్గాలను తెరిచాయి.

"మార్కో" అద్భుతమైన విజయాన్ని అందించడానికి మార్గం సుగమం చేశాయి. 2025 ఎలా ఉంటుందో ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, "ఐడెంటిటీ" థియేటర్లలోకి వచ్చింది మరియు కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచ వ్యాప్తంగా 23.20 కోట్ల భారీ వసూళ్లను అందించింది. ఈ చిత్రం దాని తమిళ వెర్షన్‌లో కూడా హిట్ స్టేటస్‌ను సాధించింది. 2025 బాక్స్ ఆఫీస్ లైనప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. "ఐడెంటిటీ" అనేది రాబోయే సంవత్సరానికి థియేటర్లు సిద్ధంగా ఉన్నాయని స్పష్టమైన సూచికగా పనిచేస్తుంది.



## పార్వతీ మాతగా కాజల్ అగర్వాల్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి వస్తున్న అప్డేట్లు అందరిలోనూ ఆసక్తిని పెంచేస్తున్నాయి. ఇక ప్రతీ సోమవారం ఒక అప్డేట్ ఇస్తూ 'కన్నప్ప'ని జనాల్లోకి మరింత తీసుకువెళ్తున్నారు. ఈ క్రమంలో పార్వతీ మాతగా నటించిన కాజల్ అగర్వాల్ లుక్‌ను రీసెంట్‌గా కన్నప్ప టీం రివీల్ చేసింది. ఇప్పటికే ఈ సినిమాలోని విభిన్న పాత్రలను పోషించిన దిగ్గజ నటీనటుల పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మోహన్ బాబు, మోహన్ లాల్, మధుబాల, శరత్ కుమార్, దేవరాజ్, హీరోయిన్ ప్రీతి ముకుందన్ పాత్రలకు సంబంధించిన లుక్‌ను రివీల్ చేశారు. తాజాగా కాజల్ అగర్వాల్ కారెక్టర్‌ను రివీల్ చేశారు. పార్వతీ దేవీగా కాజల్ అగర్వాల్ కన్నప్ప చిత్రంలో ఆడియెన్స్‌ను మెప్పించనున్నారు. ముల్లోకాలు ఏలే తల్లి.. భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి.. శ్రీకాళ హస్తిలో వెలసిని శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక అంటూ పార్వతీ మాతను విశ్లేషిస్తూ కాజల్ అగర్వాల్ లుక్‌ను రివీల్ చేశారు. ఈ లుక్‌ను చూస్తుంటే కాజల్ కెరీర్ బెస్ట్ కారెక్టర్ కాబోతోందని అనిపిస్తోంది. దైవత్యం ఉట్టి పడేలా ఈ లుక్ కనిపిస్తోంది.

## నా కెరీర్‌లో బెస్ట్ కారెక్టర్ 'గేమ్ చేంజర్'

**గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా అంజలి మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే..**

### సంక్రాంతికి మీ రెండు చిత్రాలు వస్తున్నాయి? దాని గురించి చెప్పండి?

ఏ యాక్టర్‌కి అయినా సరే సంక్రాంతికి సినిమా వస్తుందంటే ఆనందంగా ఉంటుంది. తెలుగులో గేమ్ చేంజర్, తమిళంలో విశాల్ చిత్రం రాబోతోంది. ఈ రెండు చిత్రాలకు మంచి రెస్పాన్స్ వస్తుందని ఆశిస్తున్నాను.

### గేమ్ చేంజర్‌లో మీ కారెక్టర్ గురించి చెప్పండి?

గేమ్ చేంజర్‌లో నా పాత్ర పేరు పార్వతి. మా అమ్మ పేరు కూడా పార్వతి. శంకర్  కథ చెప్పినప్పుడు.. కారెక్టర్ పేరు చెప్పినప్పుడు మా అమ్మే గుర్తుకు వచ్చారు. ఆ విషయాన్ని ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చెబుదామని అప్పటి నుంచీ వెయిట్ చేస్తూనే వచ్చాను. ఈ కారెక్టర్ నా నుంచి చాలా డిమాండ్ చేసింది. నేను కూడా అదే స్థాయిలో నటించానని అనుకుంటున్నాను. శంకర్ నా పర్ఫామెన్స్‌ను చూసి చాలా చోట్ల మెచ్చుకున్నారు. ఇది నా కెరీర్‌లో ది బెస్ట్ చిత్రం, కారెక్టర్ అవుతుంది. సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు వస్తుంది.

### మీ పాత్ర కోసం మీరు చేసుకున్న ప్రిపరేషన్స్ ఏంటి?

పార్వతి పాత్ర కోసం నేనేమీ ప్రత్యేకంగా ప్రిపేర్ అవ్వలేదు. నా పాత్రలో సస్పెన్స్, ట్విస్ట్ ఉంటుందని శంకర్  ఆల్రెడీ చెప్పారు. కాబట్టి ఇంకా నేను ఆ కారెక్టర్ గురించి ఎక్కువగా చెప్పకూడదు. అది థియేటర్‌లో ఆడియెన్స్ చూసినప్పుడు చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. సెట్స్ నుంచి వచ్చినా కూడా ఈ పాత్ర చాలా రోజులు నన్ను వెంటాడుతూనే వచ్చింది. నా కెరీర్‌లో ఇదే బెస్ట్ కారెక్టర్.

### మీ పాత్రకు నేషనల్ అవార్డు వస్తుందని అంతా అంటున్నారు?

నేను కూడా కథ విన్నప్పుడు అలానే అనుకున్నాను. నాక్కూడా అలానే అనిపించింది. అంతా అంటున్నట్టుగా అదే నిజమైతే అంతకంటే గొప్ప విషయం, సక్సెస్ ఇంకేం ఉంటుంది. ఆ దేవుడి దయ వల్ల అది నిజం కావాలి.

### ఈ పాత్రను పోషించడంలో మీకు ఎదురైన సవాళ్లు ఏంటి?

బయటే జరిగే సంఘటనలు, ఎదురైన అనుభవాల నుంచే ఏ యాక్టర్ అయినా కూడా తెరపై నటించేందుకు ప్రయత్నిస్తుంటారు. కానీ ఈ సినిమాలోని కారెక్టర్, ఆ బ్యాక్ డ్రాప్ చాలా కొత్తది. నాకు ఇలాంటి ఘటనలు, మనుషులు ఎప్పుడూ ఎదురు కాలేదు. చాలా కొత్తగా అనిపించింది. అందుకే ఈ పాత్రను పోషించేందుకు, నటనతో ఆడియెన్స్‌ను నమ్మించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చింది.

### అప్పన్న పాత్రతో మీ జర్నీ ఎలా ఉండబోతోంది?

శంకర్ నా పాత్ర గురించి చాలానే చెప్పారు. నా పాత్రలో చాలా సోల్ ఉంటుంది. ఎక్కువగా రివీల్ చేయొద్దనే ట్రైలర్, టీజర్‌లో తక్కువ షాట్స్ పెట్టారు. నా పాత్రను తెరపై చూసినప్పుడు ఆడియెన్స్ థ్రిల్ ఫీల్ అవుతారు. అప్పన్న, పార్వతీల ప్రేమ, వారి బంధం చాలా గొప్పగా



ఉంటుంది. అదే ఈ సినిమాకు ప్లస్ అవుతుంది.

### రామ్ చరణ్‌తో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ఎలా ఉంది?

రామ్ చరణ్ తన కో స్టార్స్‌కు కంఫర్ట్ ఇస్తారు. ఆన్ స్క్రీన్, ఆఫ్ స్క్రీన్ చాలా కామ్‌గా ఉంటారు. సెట్స్‌లో అందరితోనూ బాగా ఉంటారు. అందరితోనూ చక్కగా మాట్లాడతారు. దిల్ రాజు  బ్యానర్, శంకర్  సినిమా, రామ్ చరణ్ తో మొదటి సినిమా కావడంతో నాకు ఇలా అన్ని రకాలుగా ఈ చిత్రం ప్రత్యేకం. శంకర్ , మణిరత్నం చిత్రాల్లో నటించాలని అందరికీ ఉంటుంది. నాకు శంకర్ చిత్రంలో ఛాన్స్ రావడం ఆనందంగా అనిపించింది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of  Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144